


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

- వివరాలు 6 లో..



5

## కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులకు సీఆర్డీఏ ఓకే




## ఆదాయం పెంచుతాం.. 3

# ఆనందం పంచుతాం

- సంక్షేమంలో ఏపీ దరిదాపులకు ఏ రాష్ట్రమూ రాదు
- మార్చినాటికి అన్ని పంచాయతీల్లో 100 శాతం చెత్తసేకరణ
- ఢిల్లీ ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం
- చెత్త విషయంలో జపాన్ తరహాలో అలవాట్లు మార్చుకోవాలి
- వినుకొండ స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పేద ప్రజల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతామని... ప్రతి ఒక్కరికీ ఆ ఫలాలు అందుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు ఆదాయం పెంచే మార్గాన్ని నేర్పించి వారిని అభివృద్ధి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### అలాంటి చర్యలను క్షమించకూడదు..

*"భారత యువశక్తి ప్రతిభతో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ శోభాయమానమైంది. ఎక్స్‌పో బూత్‌ల్లో యువ మేధావులతో మాట్లాడే అవకాశం దక్కింది. ఇలాంటి సదస్సులు అత్యుత్తమ ప్రతిభ, ఆవిష్కరణలకు వేదికలు. భారత దేశ ప్రపంచ వేదికలు పక్షపాత విభజనకు అతీతంగా ఉండాలి. ముందు దేశ గౌరవం.. తర్వాతే రాజకీయాలు. అటువంటి సందర్భాన్ని కాంగ్రెస్ రాజకీయం చేయాలని చూడటం, సమిష్టిగా సాగాల్సిన కార్యక్రమానికి అంతరాయం కలిగించడానికి యువ విభాగాన్ని ప్రోత్సహించడం తీవ్ర నిరాశపర్చే అంశం. అంతర్జాతీయ వేదికపై దేశం యొక్క ఇమేజ్‌ను తగ్గించే చర్యలను ఎప్పటికీ క్షమించకూడదు"*

**-ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు నాయుడు**

### భారత ప్రతిష్ఠను దిగజారుస్తారా?

*ఢిల్లీ ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ వైఖరి చూసి దిగ్భ్రాంతి కలిగింది. అంతర్జాతీయ వేదికను రాజకీయ ప్రదర్శనగా మార్చడం బాధాకరం. భారత్ ప్రతిష్ఠను ప్రపంచ దేశాల ముందు తగ్గించే చర్య ఇది. సాంకేతిక ప్రతిభ, ఆవిష్కరణలు ఆహ్వానించేందుకే ఇలాంటి గ్లోబల్ వేదికలు. ప్రస్తుతం ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోంది. మన దేశ గౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత.*

**'ఎక్స్' పోస్టులో మంత్రి నారా లోకేష్**


### నాటకాల రాయుళ్లది

## రోజుకో రాజకీయం

2

- ఎక్కడున్నా.. అది బూతుల పార్టీనే
- కల్తీ నెయ్యి నిందితులను నడిరోడ్డుపై నిలబెడతా
- అక్రమాలనుంచి తప్పించుకోడానికే హెరిటేజ్‌పై నిందలు
- వినుకొండ సభలో సీఎం చంద్రబాబు పిలుపు

### శతమానం భవతి..



అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు మానస-సిద్ధార్థ్‌లను ఆశీర్వదిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.

## నేతన్నకు వెంకన్న దీవెన

- ఆప్కోతో టీటీడీ ఒప్పందం
- ఆర్డర్ జారీచేసిన టీటీడీ మార్కెటింగ్ అధికారులు
- ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీ ఆర్డర్ రాక
- చేనేతలకు మేలు కలిగేలా: మంత్రి సవిత

6



2

# మద్యం కేసులో ఏ2 అరెస్ట్

- లిక్కర్ కుంభకోణం కేసులో కీలక పరిణామం
- వాసుదేవరెడ్డి అరెస్ట్.. ఏసీబీ కోర్టుకు హాజరు
- 27 వరకూ రిమాండ్ విధించిన న్యాయస్థానం
- రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు
- ముందస్తు బెయిల్‌కు గతంలోనే నిరాకరణ



వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు రూ.3.5వేల కోట్ల కుంభకోణంలో రెండో నిందితుడిగా ఉన్న అప్పటి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు.

(పూర్తి కథనం 6వ పేజీలో)

# నాటకాల రాయుళ్లది రోజుకో రాజకీయం

- అధికారంలోవున్నా.. ప్రతిపక్షంలోవున్నా.. అది బూతుల పార్టీనే
- కల్తీ నెయ్యి నిందితులను నడిరోడ్డుపై నిలబెడతాం
- కల్తీ అక్రమాలనుంచి తప్పించుకోడానికే హెరిటేజ్‌పై నిందలు
- రాష్ట్రాన్ని కాపాడుకోడానికి ప్రజలూ కలిసి రావాలి...
- వినుకొండ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు



వినుకొండ (చైతన్య రథం): తిరుమల లడ్డూ ప్రసాదంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై సీఎం చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కల్తీ అక్రమాలనుంచి తప్పించుకోడానికే హెరిటేజ్‌పై వైసీపీ నిందలు వేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నిందితులను నడిరోడ్డుపై నిలబెడతామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. 2024లో అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన ప్రారంభించామన్నారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు పంపిస్తే కల్తీ జరిగినట్టు నివేదిక అందించిందని.. అది అసలు నెయ్యి కాదని తేలిందని స్పష్టం చేశారు. రసాయనాలతో నెయ్యి తయారు చేసి ప్రసాదంలో వినియోగించినట్టు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తన నివేదికలో పేర్కొందన్నారు.

వినుకొండలో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజావేదిక బహిరంగ సభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. గత పాలకులు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అత్యంత నాసిరకంగా తయారు చేయించారని.. 2024కంటే ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన వారంతా ఈ అంశాన్ని గుర్తించారన్నారు. శ్రీవారి ప్రసాద పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని.. అలాంటి ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని వ్యాఖ్యానించారు.

వారు కొనుగోలు చేసిన నెయ్యిని పరీక్షిస్తే జంతువుల కొవ్వు కలిసినట్టు ల్యాబ్ నివేదిక వచ్చిందన్నారు. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే సరఫరా చేసింది నెయ్యేకాదని తేలిందన్నారు. ఆ తప్పును బయటపెడుతుంటే దానిని ఇతరులపై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకా హత్య ఘటనలో నాటకాలరాయుడు రోజుకో వేషం వేశాడని ఆక్షేపించారు. చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించారన్నారని చంద్రబాబు గుర్తు చేశారు.

## తప్పించుకోవడానికే హెరిటేజ్‌పై నిందలు

గత పాలనలో తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని, అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్‌పై నిందారోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. కల్తీ నెయ్యితో ప్రసాదాన్ని కల్తీ చేసిన వ్యక్తులు ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చిందని.. నిందితులను చట్టంముందు నిలబెడతామని సీఎం స్పష్టం చేశారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రత కాపాడాలని... ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన చేపట్టామన్నారు. శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి ఫొటోలను చెప్పులతో తీసుకెళ్లారని.. సభలో రాజకీయం చేసి అనంతరం వేంకటేశ్వరస్వామి ఫొటోలను అక్కడే పడేశారని ఆవేదన వ్యక్తంచేశారు. వారికెందుకు ఇంత అహంకారం? అని సీఎం తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

గత పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసానికి గురిచేసి, పరిశ్రమల్ని తరిమేశారని.. ఏపీపైవున్న నమ్మకాన్ని పోగొట్టారన్నారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని ఆక్షేపించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## నిద్రలేస్తే వారివి చెత్త రాజకీయాలే..

రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం ఆరోపించారు. పరామర్శలకని వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారని దుయ్యబట్టారు.బూతులు తిట్టినవాళ్లను.. రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు.. కారు కిందపడిన వారిని మాత్రం పరామర్శించరని సీఎం విమర్శించారు. వైసీపీ నేతల బూతు వ్యాఖ్యల పైనా సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. గతంలో అసెంబ్లీలో తన సతీమణిపై దుర్భాషలాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని... అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మానలేదన్నారు. వారితో తిట్టించుకోవడానికే రాజకీయం చేస్తున్నామా? అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలూ కలిసి రావాలని సీఎం పిలుపునిచ్చారు. చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమన్నారు. ప్రజల కోసం రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయి మయం చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో మత్తుసేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందనే భయంతో మదనపల్లి అత్యాచార కేసులో మృగాడు ప్రాణాలు తీసుకున్నాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.

# మద్యం కేసులో ఏ2 అరెస్ట్

- లిక్కర్ కుంభకోణం కేసులో కీలక పరిణామం
- వాసుదేవరెడ్డి అరెస్ట్.. ఏసీబీ కోర్టుకు హాజరు
- 27 వరకూ రిమాండ్ విధించిన న్యాయస్థానం
- రిమాండ్ రిపోర్టులో వెలుగుచూసిన కీలక అంశాలు





విజయవాడ (చైతన్య రథం): వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు రూ.3.5వేల కోట్ల కుంభకోణంలో రెండో నిందితుడిగా ఉన్న అప్పటి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గతంలోనే ఏసీబీ కోర్టు నిరాకరించిన వేళ.. సిట్ అధికారులు ఆయనను అరెస్టు చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## ఈనెల 27 వరకు రిమాండ్

వాసుదేవరెడ్డి రిమాండ్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. సిట్ విచారణకు వాసుదేవరెడ్డి సహకరించారని అతడి తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆయన అప్రూవర్‌గా మారినట్టు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో పెండింగులో ఉన్నట్టు తెలిపారు. ప్రాసిక్యూషన్ ఏజెన్సీకి సహకరిస్తున్నారని, వాసుదేవరెడ్డిని అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ నెల 27వరకు రిమాండ్ విధించింది. వాసుదేవరెడ్డిని పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించనున్నారు. మద్యం కేసులో వాసుదేవరెడ్డితోపాటు ఎక్సైజ్ శాఖ మాజీ ప్రత్యేక అధికారి దొడ్డా వెంకట సత్యప్రసాద్ కీలక పాత్ర అని.. వారి కేంద్రంగానే కుంభకోణం జరిగిందని విజయవాడ ఏసీబీ కోర్టు గతంలో స్పష్టం చేసింది. మొత్తం కుంభకోణం శరీరమైతే.. వారిద్దరూ తలలాంటివారని తెలిపింది. తల తీసేస్తే శరీరం కుప్పకూలుతుందని, వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం ఆర్డర్లు కట్టబెట్టడంలో.. వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారు. గతంలోనే ఆయన ఇల్లు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. ఎప్పుడైనా అరెస్టు చేస్తారనే అనుమానంతో వాసుదేవరెడ్డి బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. విజయవాడలోని ఏసీబీ కోర్టుతోపాటు హైకోర్టు కూడా.. వాసుదేవరెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించాయి.

## రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు

వాసుదేవరెడ్డి రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. మద్యం కుంభకోణం కేసులో వాసుదేవరెడ్డిది కీలక పాత్ర అని పేర్కొంది. ఈమేరకు సంబంధిత ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ నివేదికలు, సాక్షుల వివరాలను వెల్లడించింది. మద్యం అమ్మకం, కొనుగోలు, ఆర్డర్లు, సరఫరా.. ఆయన కనుసన్నల్లోనే జరిగాయి. ఆన్‌లైన్‌లో ఉన్నవాటిని మాన్యువల్‌గా మార్చడంలో వాసుదేవరెడ్డి కీలక పాత్రపోషించారు. ఏపీఎస్బీసీఎల్ మొత్తాన్ని ఎలాంటి అనుమతి లేకుండా మాన్యువల్‌గా నడిపారు. సిండికేట్‌గా ఉంటూ అధికారులు, సిబ్బందిని నడిపించారు. రాజ్ కెసిరెడ్డి, అతడి అనుచరులు సుమిత్, ప్రకాశ్ ద్వారా సెటిల్మెంట్లు చేశారు.

ఓఎఫ్ఎస్ మొత్తాన్ని సిండికేట్ మెంబర్స్‌తో కలిసి నడిపించారు. ఆర్డర్స్ ద్వారా కిక్ బ్యాగ్స్ తరలింపు, బ్రాండ్స్ మార్పు, సేల్స్ సమీక్ష చేశారు. నచ్చని బ్రాండ్లను ఆపడంవంటి పనుల్లో వాసుదేవరెడ్డిది కీలక పాత్ర. లిక్కర్ కంపెనీలను బెదిరించి యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారు. పర్సంటేజ్ రూపంలో వసూళ్లు చేసి నేరాలకు పాల్పడ్డారు. పబ్లిక్ సర్వెంట్‌గా ఉంటూ నేరాలు ప్రేరేపించేలా వ్యవహరించారు. విధులను దుర్వినియోగం చేశారు. ప్రభుత్వ ఖజానాకు రూ.192 కోట్లు నష్టం చేశారు. సేల్స్, ఆర్డర్సును ప్రైవేటు వ్యక్తులకు షేర్ చేశారు" అని సిట్ తన రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.



## ఆదాయం పెంచుతాం

# ఆనందం పంచుతాం

- సంక్షేమంలో ఏపీ దరిదాపులకు ఏ రాష్ట్రమూ రాదు
- మార్చినాటికి అన్ని పంచాయతీల్లో 100 శాతం చెత్తసేకరణ
- ఢిల్లీ ఏఐ సదస్సులో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం
- చెత్త విషయంలో జపాన్ తరహాలో అలవాట్లు మార్చుకోవాలి
- వినుకొండ స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వినుకొండ (చైతన్య రథం): పేద ప్రజల ఆదాయాన్నిపెంచి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతామని... ప్రతి ఒక్కరికీ ఆ ఫలాలు అందుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు ఆదాయంపెంచే మార్గాన్ని నేర్పించి వారిని అభివృద్ధి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషన్ వేరు

వినుకొండలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం. పల్నాడులో అడుగుపెడితే వచ్చే వైబ్రేషనే వేరుగా ఉంటుంది. ఇటీవల కోటప్పకొండలో శివరాత్రి ఉత్సాహంగా జరిగింది. భక్తులతో దద్దరిల్లింది. కోటప్పకొండ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ప్రభలంటే కోటప్పకొండ ప్రభలే గుర్తుకు వస్తాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా బాగా జరుగుతున్నాయి. నేను గతంలో ముఖ్యమంత్రిగా పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరు, ఆకస్మిక తనిఖీలువంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాను. స్వచ్ఛాంధ్ర అంటే రోడ్లు ఊడ్చే కార్యక్రమం కాదు. స్వచ్ఛత మన జీవిన విధానంలో భాగం కావాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### పరిసరాల శుభ్రత.. మన బాధ్యత

'రాష్ట్రంలోని ప్రతి మండలానికో స్వచ్ఛ రథం ఏర్పాటు చేస్తున్నాం. వారానికోసారి రథాలు గ్రామానికి వస్తాయి. ఇళ్లలో పనికి రాని వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసర వస్తువులు ఇస్తారు. అన్నింటికంటే మనకు ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యం బాగుండాలంటే మంచి పరిసరాలు, శుభ్రమైన కార్యాలయాలు, గ్రామాలు ఉండాలి. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. వర్షాలకు ఆ చెత్త భూమిలో ఇంకి తద్వారా భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి వచ్చింది. నూటికి 97 శాతం మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారు. వచ్చే నెల కల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం ఇంటింటికీ చెత్త సేకరిస్తాం. రాష్ట్రంలో 4,14,004 కుటుంబాలు హోం కంపోస్టింగ్ చేస్తున్నారు. 4,19,288 టెర్రస్ గార్డెన్లు ఉన్నాయి. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూరులో రూ.1,254 కోట్లతో పీపీపీ విధానంలో 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల'ను మార్చి 15కల్లా వినియోగంలోకి తీసుకువస్తాం'అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ప్లాస్టిక్‌రహిత రాష్ట్రంగా ఏపీ

'రాష్ట్రంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధించాం. ప్లాస్టిక్ వల్ల ప్రజలు, పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టించటం, విద్యుత్ ఉత్పత్తి లాంటివి చేస్తున్నాం. చెత్త సేకరణ కోసం ట్రై సైకిళ్లు, ఈ-ఆటోలు, వివిధ యంత్రాలను వినియోగిస్తున్నాం. విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రి సహా మరో 5 ప్లాంట్లు త్వరలోనే ఏర్పాటు చేసి చెత్త నుంచి విద్యుత్ తయారు చేసేందుకు చర్యలు చేపడతాం. చెత్త, వ్యర్థాల నిర్వహణలో మన ఆలోచనా తీరు మారాలి. మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి సంక్రమిత వ్యాధులు తడి వ్యర్థాల కారణంగానే వస్తున్నాయి. జపాన్ లో రోడ్లపై చిన్న కాగితం ముక్క కూడా కనిపించదు. అక్కడి పౌరుల తరహాలో మనమూ కొన్ని అలవాట్లను మార్చుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

### రాష్ట్రంలో పెనుమార్పులు రాబోతున్నాయి

'రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పెనుమార్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇచ్చిన హామీమేరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా 1న పింఛన్లు అందిస్తున్నాం. నేను స్వయంగా కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత పెద్ద సంక్షేమ కార్యక్రమం అమలు చేయడంలో దేశంలోని మరే రాష్ట్రమూ ఏపీ దరిదాపుల్లో లేదు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థికసాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందిస్తాం. అన్ని నియోజకవర్గాల్లోనూ అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. గిట్టుబాటు ధర వచ్చే పంటలనే రైతులు వేయాలని కోరుతున్నాను. వారసత్వంగా వచ్చే పంటలనే పండిస్తే ఆదాయం తక్కువ వచ్చి ఇబ్బందులు వస్తాయి. రైతుకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. ఏఐ ద్వారా వ్యవసాయ నిపుణుణ్ని అందుబాటులోకి తెచ్చి రైతుకు శిక్షణ అందిస్తాం. ఇటీవల బిల్ గేట్స్ రాష్ట్రంలో పర్యటించినప్పుడు మనవాళ్ల టెక్నాలజీ వినియోగాన్ని మెచ్చుకున్నారు. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తున్నాం. అందులో భాగంగా వినుకొండనూ అభివృద్ధిచేస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. మొదట్నుంచీ డ్వాక్రా మహిళలు నాకు అండగా ఉన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారుచేసే బాధ్యత తీసుకున్నాం. సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు తెస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### పీ-4తో పేదలకు ఆర్థిక చేయూత

'సమాజంలో అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే పీ4 కింద లక్షమంది మార్గదర్శులు... 10 లక్షల మంది పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. అట్టడుగున ఉండే 20 శాతం బంగారు కుటుంబాలు, పైన ఉండే 10 శాతం మార్గదర్శులు కలిసి పనిచేస్తే రేపటి రోజున ఈ బంగారు కుటుంబాలే మార్గదర్శులు అవుతారు. పీ4 ద్వారా 100 కుటుంబాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుని అభినందిస్తున్నాను. ఈ పథకం ద్వారా మరింతమంది పేదలకు ఆర్థికచేయూత అందించేందుకుమరికొందరు ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు కోరారు.


### ఢిల్లీలో ఏఐ సదస్సు సమయంలో కాంగ్రెస్ ప్రవర్తన దారుణం

'ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సదస్సుకు నేను హాజరయ్యాను. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. సుమారు 60 దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహా వివిధ రంగాల్లో ఏఐ ఏం చేస్తుందో తెలిపారు. ఢిల్లీలో ఇంతమంచి సదస్సు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ వాళ్లు దారుణంగా ప్రవర్తించారు. ఓవైపు ప్రపంచమంతా టెక్నాలజీలో ముందుకుపోతుంటే.. యువత ప్రయోజనాలు కాపాడాల్సిన పార్టీలు అర్ధనగ్న ప్రదర్శన చేయడం బాధించింది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ తరహా శైలి దేశానికి నష్టం చేస్తుంది. మన రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏం జరిగిందో చూశాం. ఏపీ అంటే అందరూ ఛీ కొట్టారు. పారిశ్రామికవేత్తలు పారిపోయారు. ఆస్తులు తాకట్టుపెట్టి అప్పులు చేశారు. అరాచక పాలనకు వ్యతిరేకంగా టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఎన్నికలకు వెళ్తే ప్రజలు గొప్ప విజయం అందించారు. కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా వెంటనే ప్రజల కోసం అమలు చేయడం నాకు అలవాటు. 1995లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ కట్టాను. 25 ఏళ్లలో దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. అందుకు మన దూరదృష్టే కారణం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. అమరావతిని క్వాంటమ్ వ్యాలీకి చిరునామా చేస్తాం. విశాఖలో భాగస్వామ్య సదస్సు ద్వారా రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. మెగా డీఎస్సీ ద్వారా 15,600 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎన్డీఏ కూటమిదే. రోడ్ల మరమ్మతులు చేపడుతున్నాం. కరెంటు చార్జీలు పెంచబోం. వినుకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని 1000 పడకల ఆస్పత్రిగా మార్చుతాం. ట్రామా కేర్ సెంటర్, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. వినుకొండలో అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. బస్టాండ్ ను ఆధునీకరిస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### స్టాళ్ల సందర్శన... ఉత్పత్తుల పరిశీలన

వ్యర్థాల సేకరణకు వినియోగించే స్వచ్ఛ రథాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు. దాచేపల్లికి చెందిన స్వచ్ఛ రథం డ్రైవర్ దుర్గారావు, హోం కంపోస్టింగ్ విభాగంలో లక్ష్మీ గోవిందమ్మను ముఖ్యమంత్రి సత్కరించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం









పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.




స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. కార్యక్రమం అనంతరం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు.






# కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులకు సీఆర్డీఏ ఓకే

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో 58వ సీఆర్డీఏ ఆథార్టీ సమావేశం జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. బ్యాంకులు, బీజేపీ కార్యాలయ స్థలాలకు సంబంధించి సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సులకు సీఆర్డీఏ ఆమోదం తెలుపుతూ.. హైకోర్ట్, అసెంబ్లీకి సంబంధించి ఎంవిపి వర్క్సుకు సంబంధించి అనుమతులు మంజూరు చేసింది. ఏజిఐసీఎల్‌కు పనులబదిలీకి సంబంధించి సీఆర్డీఏ ఆమోదం తెలుపుతూ..అమరావతిలో రోడ్లు, డ్రెయిన్లతో పాటు గ్రీన్ అండ్ బ్లూ డిజైన్ల అంశంపై సమావేశం చర్చించింది. ఇతర దేశాల్లో ఉన్న పార్క్‌లపై అధ్యయనం చెయ్యాలనీ ఏడీసీకి సూచించాలని సమావేశం నిర్ణయిం చినట్టు మంత్రి నారాయణ వెల్లడించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడి రోగులతో కాసేపు ముచ్చటించారు. ఆసుపత్రిలో కాన్పు అయిన నాగేశ్వరి, నేత్రావతి అనే బాలింతల వద్దకు వెళ్లారు. వారికి జన్మించిన నవజాత శిశువులను ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడారు. తల్లీబిడ్డల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తనపై ఇద్దరు బాలింతలు, వారి సహాయకుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు.



















# నేతన్నకు వెంకన్న దీవెన

- ఆప్కోతో టీటీడీ ఒప్పందం
- ఆర్డర్ జారీచేసిన టీటీడీ మార్కెటింగ్ అధికారులు
- కండువాలు, దుశ్శాలువాలు, ఇతర వస్త్రాల పంపిణీకి ఆర్డర్
- ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీ ఆర్డర్ రాక
- నేతన్నలకు 365 రోజుల ఉపాధి కల్పనలో మరో ముందుడుగు
- చేనేతలకు మేలు కలిగేలా టీటీడీ ఆర్డర్: మంత్రి సవిత హర్షం
- టీటీడీ పాలకమండలికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి



అమరావతి (చైతన్య రథం): చేనేతరంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్‌లు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు టీటీడీ మార్కెటింగ్ శాఖనుంచి ఆర్డర్ కాపీ ఆప్కోకు వచ్చింది. టీటీడీనుంచి ఆప్కోకు ఇటువంటి ఆర్డర్ రావడం ఇదే మొదటిసారి. తిరుమల తిరుపతి వెంకన్న దర్శనానికి రోజూ వేలాదిమంది భక్తులు వస్తుంటారు. వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉంటుంటారు. తిరుమలకు విచ్చేసే వీఐపీలకు వెంకన్న ప్రత్యేక దర్శనంతో వేద పండితులు వేదాశీర్వచనం కూడా అందజేస్తుంటారు. వేదాశీర్వచనం చేసే సమయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్రపటంతోపాటు కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్‌లు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది. దీనిలో భాగంగా కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్‌లు సరఫరా చేయాలని ఆప్కోకు టీటీడీ మార్కెటింగ్ అధికారులు ఆర్డర్ ఇచ్చారు. మొదటి విడతగా మూడువేల కండువాలు, అయిదు వేల దుశ్శాలువాలు, 90 వేల కాటన్ అప్పర్‌లు, 75 వేల కాటన్ బ్లౌజ్‌లు తిరుమల దేవస్థానానికి సరఫరా చేయాలోని ఆ ఆర్డర్‌లో టీటీడీ అధికారులు పేర్కొన్నారు. టీటీడీకి అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్‌లపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగులో, సంస్కృతంలో ముద్రించాలని టీటీడీ స్పష్టం చేసింది.

### ఆప్కో చరిత్రలో మొదటిసారి టీటీడీ ఆర్డర్

ఈ బాధ్యత గతంలో తమిళనాడుకు చెందిన కో-ఆప్టెక్స్‌కు ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నేతన్నలకు ఏడాదిపాటు ఉపాధి కల్పనే లక్ష్యంలో భాగంగా టీటీడీనుంచి ఆప్కోకు ఆర్డర్ వచ్చేలా చేసిన కృషి ఫలించింది. ఈ ఆర్డర్ రావడంలో రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి సవిత, అధికారులు పాత్ర మరువలేనిది. ఆప్కో ఏర్పడి 51ఏళ్లలో మొదటిసారి టీటీడీనుంచి ఆర్డర్ రావడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా నేతన్నలకు నిత్యం ఉపాధి కల్పించే దిశగా కో-ఆప్టెక్స్, టాటా, తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఆర్డర్‌తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి సవితకు, టీటీడీకి ధన్యవాదాలు తెలియజేశాయి.

## చేనేతకు వెంకన్న దీవెన

**- మంత్రి సవిత**



నేతన్నలకు 365 రోజులపాటు ఉపాధి, ఆర్థిక భరోసా కూడిన జీవనం అందించాలన్న సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి నేతన్నలకు ప్రయోజనాలు కలిగేలా పథకాలు రూపొందిస్తున్నా మని, పలు ఒప్పందాలు కూడా చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో చరిత్రలో మొదటిసారి టీటీడీతో ఒప్పందం చేసుకోవడం ఆనందకర విషయమన్నారు. టీటీడీ ఆర్డర్ నేతన్నలకు వెంకన్న దీవెన వంటిదన్నవారు. టీటీడీ, ఆప్కో ఒప్పందం కుదురడంలో ముఖ్యభూమిక పోషించిన చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అభినందించారు. ఏపీ నేతన్నలకు మేలు కలిగేలా నిర్ణయం తీసుకున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలికి మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రపంచ తెలుగు మహాసభలకు రండి

**చంద్రబాబుకు చైతన్యరాజు ఆహ్వానం**

అమలాపురం (చైతన్యరథం): ఈ నెల 28, మార్చి 1 తేదీల్లో అమలాపురంలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కిమ్స్ చైర్మన్ చైతన్యరాజు కోరారు. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో 3వ ప్రపం చ తెలుగు మహాసభలను పండుగలా నిర్వహిస్తున్నట్లు చైతన్యరాజు చెప్పారు. అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అమలాపురం వేదికగా జరగనున్న ఈ మహాసభల ఏర్పాట్లు,తెలుగు భాష,సంస్కృతి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారు ముఖ్యమంత్రికి వివరించారు. రెండు రోజులపాటు వైభవంగా జరగనున్న ఈ సభలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రముఖులు,భాషాభిమానులు హాజరుకానున్నారు. తెలుగు జాతి ఖ్యాతిని చాటిచెప్పేలా ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తామని చైతన్యరాజు చెప్పారు.

# విద్యలో విప్లవాత్మక మార్పులు

- అవకాశాలను వినియోగించుకుని ఎదగండి
- ఉన్నతస్థాయికి చేరాలన్న లక్ష్యాలు మరువొద్దు
- పరిసరాల పరిశుభ్రత జీవితంలో భాగంకావాలి
- విద్యార్థులకు హోంమంత్రి అనిత పిలుపు
- టీచర్‌గా పనిచేసిన అనుభవాలు గుర్తు చేసుకున్న మంత్రి
- పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటన



పాయకరావుపేట (చైతన్య రథం): విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు చక్కని మార్గమని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అందివచ్చిన అవకాశాలను విద్యార్థులు విని యోగించుకుని.. ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన హోంమంత్రి అనిత.. రాజానగరం పాఠశాల లో విద్యార్థులతో ముచ్చటించారు. పరిసరాల పరిశుభ్రతతో చక్కనివాతావరణం ఉంటుందని, ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులు తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఈ సందర్భం గా పిలుపునిచ్చారు.విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. దూరప్రాంతాల నుంచి కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు అందజేశామని గుర్తు చేస్తూ.. వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల శ్రమను గౌరవించా లని హితవు పలికారు.తల్లిదండ్రులకు చెప్పలేని పనులు చేయకూడదని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆడపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. మంత్రి అనిత పాయకరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. రాజాన గరం, వెంకటనగరం గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులిస్తూ ఆత్మీయంగా ఆహ్వానించారు.

పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.44 లక్షల నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకుకు మంత్రి అనిత శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటనగరం గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల పరిధిలో ఆర్ అండ్ బీ నిర్మించనున్న 11 రోడ్లకు సుమారు రూ.29 కోట్ల నిధులతో శంకుస్థాపన నిర్వహించారు. ఇక పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు.రాజానగరం పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు. అనంతరం పాయకరావు పేట, కోటవురట్ల మండలాలకు చెందిన రెండు స్వచ్ఛ రథాలను మంత్రి ప్రారంభించారు. స్వచ్ఛ రథంలో లభ్యమయ్యే సరుకులు, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను గతంలో రాజానగరం పాఠశాలలో టీచర్‌గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఈ ప్రాంతానికి ఒకే ఒక్క బస్సు సౌకర్యం ఉండేదన్నారు. తాను పని చేసిన పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం ఎంతో ఆనందంగా ఉందని అనిత వ్యాఖ్యానించారు.

# వైసీపీ నాయకులకు దేవుడితో పరాచికాలా?


## దేవుడినే వాడుకుంటే... ఆయనే తీర్పు ఇస్తాడు - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి (చైతన్యరథం): 'దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసీపీ నేతలు దిగజారారు... నిత్యం అబద్ధాలు, అల్లర్లు తప్ప సభలో ఏమి చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి లేదు, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్కలేదు' అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో చెప్పులు, షూలు వేసుకుని కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఫొటోలతో నినాదాలు చేస్తూ నీచానికి దిగారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు, వెకిలివేషాల కేంద్రాలుగా మార్చారని, ఇప్పుడు ఏకంగా దేవుడి ఫొటోలతో దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. 'హిందూ మత విశ్వాసాల పట్ల, తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్మోహన్ రెడ్డికి ముందు నుంచీ చిన్నచూపు ఉంది. పరమ పవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారు. శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్న లాగా జగన్‌రెడ్డి నిలిచాడు. శ్రీవారి ఆలయంలో శ్రీవారి నామస్మరణ తప్ప మరేదీ వినిపించదు... అటువంటి పవిత్ర ప్రదేశంలో జగన్మోహన్‌రెడ్డి పిన్ని చేత "జగన్‌రెడ్డి రక్షక గోవింద" అని పొగిడించుకుని శ్రీవారిని అవమానించి కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీశార'న్నారు.

శ్రీవారు నడయాడే మాడ వీధుల్లో చెప్పులతో తిరిగి జగన్మోహన్‌రెడ్డి తనకు స్వామివారి పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుకున్నాడన్నారు. టీటీడీ ఆస్తులను గత ఎన్నికల్లో రాజకీయ అవసరాలకు ఉపయోగించుకున్నాడన్నారు. ఎన్నికల ప్రచారాల్లో కరపత్రంలా లక్షల లడ్డూలను వైసీపీ నాయకులు పంచారని ఆరోపించారు.

'టీటీడీ నిధులను దారి మళ్ళించి తిరుపతి నగరపాలక సంస్థ పేరిట కోట్ల రూపాయలు దోచుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు కలిసి వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్లు అమ్ముకున్నారు. సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లు, ప్రసాదాలు అన్నింటిలోనూ బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. వెంకన్నకిచ్చే తలనీలాలను సైతం వైసీపీ దోపిడీకి అతీతం కాలేదనే చెప్పాలి. రూ.2 కోట్ల విలువైన తలనీలాలను మొదట మయన్మార్, అక్కడి నుంచి థాయ్ లాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలిస్తుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకోవడమే దీనికి ఉదాహరణ' అన్నారు.

'రామతీర్థంలో రాములవారి శిరస్సు ఖండన చేయడం వంటి దాష్టీకానికి ఒడిగట్టారు. జగన్ పాలనలో ఒకటి కాదు, రెండు కాదు.. హిందూ దేవాలయాలపై వందలాది దాడులు ప్రతిరోజూ జరుగుతుండేవి. దోషులను శిక్షించకుండా హిందువులకు మనోధైర్యం ఇవ్వకుండా, ఈ ఘటనలు ఖండిస్తున్నామని కూడా చెప్పకుండా ఐదేళ్లు జగన్‌రెడ్డి హిందూ వ్యతిరేక విధానాలు కొనసాగించాడు. వైసీపీ హయంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు,



విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయి. ముఖ్యమంత్రిగాఒక్కరోజు కూడా వెళ్లి పరిశీలించలేదు.'

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాలి.. కానీ జగన్‌రెడ్డి మాత్రం ఏరోజూ సతీసమేతంగా పట్టువస్త్రాలు ఇవ్వకుండా హిందూ సంప్రదాయాలను కాలరాశాడు. అన్యమతస్థుడైన ఆయన ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుమల పర్యటించడం, స్వామివారికి తాను ఒక్కడే పట్టువస్త్రాలు సమర్పించడంపై పండితులు, మేధావులు అభ్యంతరం వ్యక్తం చేసినా ఖాతరు చేయలేదన్నారు.

దేవాలయాల భూములపై, మాన్సాస్ ట్రస్ట్ ఆస్తులపై, టీటీడీ ఆస్తుల అమ్మకంపై ఉన్న శ్రద్ధ దేవాలయాల పరిరక్షణపై జగన్మోహన్ రెడ్డికి లేదు. తిరుమల శ్రీవారిని నల్లరాయి అన్న భూమన కరుణాకర్‌రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టిన దుర్మార్గుడు జగన్ అన్నారు.

వైసీపీ పాలనలో టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు, టీటీడీ వెబ్ సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్‌సైట్ లింక్ పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు తిరుమల పవిత్రతను దెబ్బతీశాయన్నారు.

టీటీడీ నిధులను దారి మళ్లించడమే కాకుండా, వెంకన్న ప్రసాదాన్ని ఎన్నికల ప్రచారానికి వాడుకున్న హీనుడు జగన్. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులను నిత్యకృత్యంగా మార్చాడు. రాష్ట్రంలో 2500 దేవాలయాల ట్రస్ట్‌లను నిర్వీర్యం చేసి హిందూమతంపై దాడి చేసిన పాపాత్ముడు. ఆదాయ వనరుగా టీటీడీని మార్చుకుని రాజకీయ అవసరాలకు వాడుకున్నారు. సామాజిక న్యాయమంటూ ఒకే సామాజికవర్గానికి పాలకమండలిలో ఎక్కువ శాతం కట్టబెట్టాడు దేవదేవుడితో ఆటలు ఆడాడు కాబట్టే 11 సీట్లకు పడిపోయాడు. అయినా సిగ్గు, బుద్ధి రాలేదు. ఏ మతం అయినా గౌరవించడం జగన్ నేర్చుకోవాలి. చేసిన తప్పులు ఒప్పుకుని దేవుడిని క్షమాపణ వేడుకుంటేనే ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని' మంత్రి సంధ్యారాణి చెప్పారు.

## టిడ్కో ఇళ్లను పూర్తిచేసి పేదలకందిస్తాం

### మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం పాలకొల్లు నియోజకవర్గంలో పర్యటించారు. పాలకొల్లులో టిడ్కో, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులను పరిశీలించిఅధికారులతో సమీక్షించారు. గత టీడీపీ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల అయిన టిడ్కో గృహాలను 80 శాతం పూర్తి చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మిగిలిన 20 శాతం ఇళ్లు పడకేశాయన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను బ్యాంకులో తాకట్టు పెట్టి 5వేల కోట్లు దారి మళ్లించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. బ్యాంకు నుంచి రుణం తీసుకున్న సొమ్ముతో ఇళ్లు పూర్తి చేసేందుకు ఒక్క రూపాయి గానీ,అర బస్తా సిమెంట్ గానీ ఖర్చు చేయకపోగా రంగులేసుకుని చేతులు దులుపుకున్నారన్నారు. లబ్ధిదారుల నుంచి తీసుకున్న బ్యాంకు రుణం, గృహాల నిర్మాణ ఖాతాలో ఉంటే, ఇప్పటికే మిగిలిన ఇళ్లుపూర్తిచేసి అందరికీ అందజేసేవారమన్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ టిడ్కో ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. ఇళ్లతో పాటు, అన్ని అన్ని మౌలిక వసతులు కల్పించే దిశగా పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

## పేదల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యం: మంత్రి గొట్టిపాటి



అద్దంకి (చైతన్యరథం): విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకిలో పర్యటించారు. పుట్టావారిపాలెంలోని అతిథిగృహంలో 85 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల విద్య, వైద్యం, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు.అనారోగ్యంతో ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగానిలుస్తోందన్నారు. పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదలకు సంక్షేమంఅందించడంలో దేశంలో ఏపీ రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు.

## శాసనమండలిలో శ్రీవారికి ఘోర అపచారం

- జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ సభ్యుల నీచ రాజకీయం
- మత విశ్వాసాలతో ఆడుకుంటే సమాజం క్షమించదు
- మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైసీపీ నేతలు శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటానికి ఘోర అపచారం చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం ఆయన తూర్పుగోదావరి జిల్లా ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇప్పుడు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు ఏ దేవుడి విషయంలో అయినా ఏ మతం విషయంలో అయినా జరిగే అవకాశముందన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్న మనమంతా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

శనివారం శాసనమండలిలో డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తరపున ఒక బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి బూట్లు, చెప్పులు వేసుకుని మరీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటాలను పట్టుకున్నారని మంత్రి దుర్గేష్ వివరించారు. "పవిత్రమైన దేవుడి పటాలను గాలిలో ఊపుతూ, ఆ తర్వాత వాటిని నిర్లక్ష్యంగా కిందకు విసిరివేయడం చూసి మేము నిశ్చేష్టులమయ్యాం. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచే చర్య" అని ఆయన మండిపడ్డారు. ఈఘటన యాదృచ్ఛికం కాదు,ముమ్మాటికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ లోనే జరిగింది. గతంలో తిరుమల డిక్లరేషన్‌పై సంతకం చేయక పోవడం, లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం వంటి ఘటనలే దీనికి నిదర్శన మని స్పష్టం చేశారు. అంతేకాదు నాడు వారి హయాంలో ఇష్టం లేని వ్యక్తులను జైల్లో పెట్టించడం, వినతిపత్రాలు ఇవ్వడానికి ఆఫీసుకు వెళ్తే హౌస్ అరెస్ట్‌లు చేసి ఇంట్లో కూర్చోబెట్టడం, తప్పు లేకపోయినా ఏదో ఒక రకమైన కేసు బనాయించి ఇబ్బందులు పెట్టడం తదితర అప్రజాస్వామిక కార్యక్రమాలనే మొదటి నుంచీ వైసీపీ వాళ్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వీటన్నింటి వల్లే జగన్ ఒక నియంతగా పేరు తెచ్చుకున్నారని వివరించారు. ప్రస్తుతం శాసనమండలిలో వైసీపీ సభ్యులు బూట్లతో కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకున్నారన్న ఆధారాలు స్పష్టంగా ఉన్నా, సీనియర్ నాయకుడైన బొత్స సత్యనారాయణ వంటి నేతలు వితండవాదం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. తిరుమల శ్రీవారికి సతీసమేతంగా పట్టువస్త్రాల సమర్పణకు ఒక్కడే వెళ్తారని, తిరుమలలో గోవింద నామస్మరణనే మారు మోగాలన్న నిబంధనను ఉల్లంఘించి సాక్ష్యాత్తు వారి పిన్నితో జగన్ రక్షకా గోవింద అనిపించుకున్న దుర్మార్గాన్ని చూశామని మంత్రి దుర్గేష్ ఫైర్ అయ్యారు.వైసీపీకి ఏ రకమైన నమ్మకాలు లేవు. ఏదో రకంగా గలాటా చేయడం పరిపాటి అయింది.. భగవంతుణ్ణి కించపరచమని జగన్ ఇచ్చిన ప్రోత్సాహమని స్పష్టమవుతోందన్నారు. జగన్‌కు ఎదుటి వారిని గౌరవించే మనస్తత్వం లేదని మరోమారు స్పష్టమైందన్నారు.ఈ క్రమంలో వైసీపీ అనుసరిస్తున్న మతవిద్వేష, అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టేందుకు కూటమి పక్షాన వారంపాటు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తులు అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని, కానీ వైసీపీ నేతలకు ప్రజాస్వామ్య విలువల పట్ల కనీస గౌరవం లేదని దుర్గేష్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు.. వారు ఇచ్చిన తీర్పును శిరసావహించాల్సిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. సమాజమంతా కలిసి ఈ తరహా విధానాలను ఖండించాలని,నిర్దిష్టమైన ఆలోచన చేయకపోతే భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారే అవకాశం ఉందని దిశానిర్దేశం చేశారు. భారతీయ సమాజంలో ఉండేవారికి పరమతసహనం ఉంది.. అది కోల్పోయే ప్రమాదం వస్తే ఎవరూ ఉపేక్షించవద్దన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియా ఈఅంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకరించాలని మంత్రి దుర్గేష్ కోరారు.

మీడియా సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా శాసనసభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ జిల్లా అధ్యక్షులు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మత్స్యకారుల కుటుంబాలకు
## పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల
**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద మరణించిన 95 మంది మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సహాయం విడుదల చేసినట్టు వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018 సంవత్సరం నుంచి వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న ఈ కేసులను ప్రత్యేకంగా పరిశీలించి మొత్తం రూ. 4.75కోట్లు మంజూరు చేసి విడుదల చేశామన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా పరిష్కరించి... 95 మంది లబ్ధిదారుల్లో 90 మంది కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఎక్స్‌గ్రేషియా మొత్తాలు జమ చేశామని వెల్లడించారు. మిగిలిన ఐదుగురు లబ్ధిదారుల ఖాతా వివరాల్లో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా జమ ప్రక్రియ పూర్తికాలేదని, వాటిని త్వరితగతిన పరిష్కరించి మొత్తాలను వారి ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, బాధిత కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### ప్రజా సమస్యలకు
## త్వరితగతిన పరిష్కారం
**అధికారులను ఆదేశించిన మంత్రి జనార్ధన్ రెడ్డి**

నంద్యాల (చైతన్య రథం): ప్రజా వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామంటూ.. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించామన్నారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలువంటి అంశాలు ఆయన దృష్టికి రాగా.. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్జీల స్వీకరణలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో అన్ని వర్గాలనుంచి ఆనందం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అర్జీల స్వీకరణకు జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.



### డిప్యూటీ సీఎం చొరవతో
# కొణిదెల గ్రామానికి మహర్దశ

- **రూ.50 లక్షల విరాళంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం**
- **తీరనున్న దాహార్తి**
- **పల్లె పండగ, సాస్కీ, గ్రామీణ రహదారి సబ్ ప్లాన్ ద్వారా రూ.6కోట్లతో పలు అభివృద్ధి పనులు**
- **ఎన్నికల ముందు కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించిన పవన్‌కల్యాణ్**

కొణిదెల (చైతన్యరథం): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామానికి మహర్దశ పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ఆయన ప్రత్యేక దృష్టి సారించి ఆ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. రూ. 50లక్షల విరాళం అందించి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. పల్లె పండగ 1.0, పల్లె పండగ 2.0, సాస్కీ, గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్ తదితర పథకాల ద్వారా వచ్చిన నిధులతో రోడ్లు, డ్రైన్లు, కాలువల అభివృద్ధి, గోకులాలు, ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. కేవలం ప్రభుత్వ పథకాల నుంచే ఇప్పటివరకు సుమారు రూ.6 కోట్లకు పైగా నిధులను కొణిదెల గ్రామాభివృద్ధికి వెచ్చించారు.

2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో ఉండగా తమ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కొణిదెలకు చెందిన కొందరు పవన్‌కల్యాణ్‌ని కోరారు. తన ఇంటి పేరుతో ఉన్న ఆ గ్రామాన్ని దత్తత తీసు కుంటానని ఆ సందర్భంలో ఆయన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆ గ్రామాభి వృద్ధికి రూ.50 లక్షల విరాళం అందజేశారు. ఆ మొత్తంతో 90వేల లీటర్ల రక్షిత తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ఇది రెండువేల మంది దాహార్తి తీర్చనుంది.

పల్లెపండగ 1.0లో సుమారు రూ.20లక్షలకు పైగా నిధులు వెచ్చించారు. మూడు అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయ్యింది. పల్లె పండగ 2.0లో రూ. 45 లక్షల అంచనా వ్యయంతో ఏడు సీసీ రోడ్లు మంజూరు చేశారు. పనులు పురోగతిలో ఉన్నాయి. సబ్ ప్లాన్ నిధులతో గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ నుంచి పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం వరకు



5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కొణిదెల వరకు రోడ్డు పునరుద్ధరణ పనులకు రూ.45 లక్షలు మంజూరు చేయించా రు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు నాలుగు గోకులాలు, గృహ నిర్మాణ శాఖ సహకారంతో 19 ఇళ్లు, నీటి తొట్టెలు నిర్మింపజేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానల్స్ ను అభివృద్ధి చేశారు. రెండు మైనర్ కాలువల పునరుద్ధరణ, మూడు కమ్యూనిటీ చెక్ డ్యామ్స్ మరమ్మతులు పూర్తి చేశారు.

## తప్పు చేసి అడ్డంగా వాదిస్తున్నారు
**జగన్‌రెడ్డిపై మంత్రి టీజీ భరత్ ఫైర్**



కర్నూలు (చైతన్యరథం): 'వైసీపీ నేతలు శాసనమండలిలో చెప్పులేసుకుని వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్రదర్శించడాన్ని మంత్రి టీజీ భరత్ తప్పుబట్టారు. శనివారం ఆయన టీడీపీ నేతలతో కలిసి కర్నూలులోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరిగింది వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు. తప్పు చేసి కూడా జగన్మోహన్‌రెడ్డి అడ్డంగా వాదిస్తున్నారన్నారు. ఆయన తిరుమల వెళ్లి తప్పుజరిగిందని ఒప్పుకుని దేవుడిని మొక్కుకోవాలన్నారు. వైసీపీ నేతలు జగన్మోహన్‌రెడ్డిని తప్పుదోవ పట్టిస్తూ సలహాలు ఇస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకోవాల న్నారు.'తిరుమల వెంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వాళ్లు తప్పకుండా శిక్ష అనుభవిస్తారు. శాసన మండలిలో ముఖ్యమైన అంశాలను చర్చించ కుండా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరు బాధాకరం. వారికి బుద్ధి రావాలని శ్రీవారిని మొక్కుకున్నామని భరత్ చెప్పారు.

### వైసీపీ హంతకులకు కొమ్ముకాసిన జగన్‌రెడ్డికి
## సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు
**- ఎమ్మెల్యే ఆనంద్‌బాబు**

మంగళగిరి (చైతన్యరథం): 'గత ప్రభుత్వంలో 2022 మే 19వ తేదీ రాత్రి పది గంటల సమయంలో జరిగిన ఘటన ఈ రాష్ట్ర ప్రజల మనస్సుల్లో ఇప్పటికీ ముద్రపడి ఉంది. జగన్మోహన్‌రెడ్డి పార్టీకి చెందిన అప్పటి ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం తీవ్రంగా గాయాలపాలై మరణించాడు. అతడి శరీరంపై 31 గాయాలు ఉండగా కూడా మొదట ఈ కేసును అనుమానాస్పద మృతిగా నమోదు చేయడం తీవ్ర అనుమానాలకు దారితీసింది' అని టీడీపీ ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబు అన్నారు. బాధితుడి శరీరంపై ఉన్న గాయాలు రోడ్డు ప్రమాదం కాదని స్పష్టంగా సూచిస్తున్నప్పటికీ కేసు నమోదు విధానం, ప్రారంభ దర్యాప్తు తీరు, సాక్ష్యాల సేకరణలో నిర్లక్ష్యం వంటి అంశాలు అప్పట్లోనే ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించాయ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు, ప్రజాసంఘాలు ఆందోళనలు చేపట్టాయి.



తెలుగుదేశం పార్టీ తరపున మేము కూడా సంఘటనాస్థలానికి వెళ్లి బాధిత కుటుంబానికి అండగా నిలిచామన్నారు. తదనంతర పరిణామాల్లో అనంతబాబు లొంగిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కేసు దర్యాప్తు విధానంలో అనేక ప్రశ్నలు మిగిలాయి. సీసీ టీవీ ఫుటేజీల సేకరణ, ఫోరెన్సిక్ విశ్లేషణ, ఇతర ఆధారాల పరిశీలనలో తగిన శ్రద్ధ చూపలేదనే ఆరోపణలొచ్చాయి. అప్పటి పోలీసు అధికారుల వ్యవహార శైలిపై కూడా సందేహాలు వ్యక్తమయ్యాయి.

ప్రస్తుతం ఈ కేసు దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. కోర్టు విచారణకు సమయ పరిమితి విధించడం, దర్యాప్తు పురోగతిపై స్పష్టత కోరడం ఒక ముఖ్య మైన పరిణామం. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేసి సమగ్ర విచారణ చేపట్టడం స్వాగతించదగ్గ విషయం.

ఈ నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఎందుకు తక్షణం కఠిన చర్యలు తీసుకోలేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి. ఒక దళిత యువకుడి మరణం విషయంలో పూర్తి పారదర్శకత, నిష్పాక్షిక దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది. 'వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరగాలి. ఈ కేసులో ప్రమేయం ఉన్న వారందరినీ చట్టం ముందు నిలబెట్టాలి. దర్యాప్తులో లోపాలు ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ ప్రభావం లేకుండా, పారదర్శకంగా విచారణ పూర్తి చేయాలి.' అని డిమాండ్ చేశారు. దళితుల గౌరవం, భద్రత, హక్కులు కాపాడడమే ప్రజా స్వామ్య ప్రభుత్వ ధర్మం. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు టీడీపీ పోరాటం కొనసాగుతుందని ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# సిగ్గుంటే.. అసెంబ్లీకి రండి

- అక్కడే చర్చిద్దామంటూ వైసీపీకి మంత్రి కొల్లు రవీంద్ర సవాల్
- క్రికెట్ చూడ్డానికి సొంత డబ్బుతో వెళ్తే మీకేంటి నొప్పి?
- పేదల సొమ్ముతో జగన్ జల్సాలు జనానికి తెలియనివా?
- పేర్ని నానిని బందరులో పిచ్చి కుక్కలూ పట్టించుకోవు
- లోకేశ్, చంద్రబాబుపై అడ్డగోలుగా వాగితే ఉపేక్షించేది లేదని వార్నింగ్



అమరావతి (చైతన్య రథం): "ప్రజలు చిత్తుగా ఓడించినా, వారి అరాచకాలన్నీ చూసి ప్రజలు చీదరించుకుంటున్నా.. ఇంకా వైసీపీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. బందరులో పిచ్చికుక్క కరిచిన పేర్ని నాని ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. ఏదో ఒకటివాగి సోషల్ మీడియాలో హడావుడి చేయడం తప్ప.. చేసిందేమీ లేదు. నారా లోకేశ్, నారా చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత కూడా పేర్ని నానికి లేదు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడి పారిపోయిన వ్యక్తి పేర్ని నాని. కొడుకుని నిలబెడితే 50 వేల భారీ తేడాతో ఓడించారు. బందరు ప్రజలు కాదు కదా.. అక్కడి పిచ్చి కుక్కలు కూడా పేర్ని నానిని పట్టించుకోవు" అని గనుల మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"నారా లోకేశ్‌కు క్రికెట్ అంటే ఇష్టం. లైవ్ మ్యాచ్ చూడ్డానికి సొంత ఖర్చులతో వెళ్లారు. అందులో తప్పేంటి? అదేమైనా మీలా గంట, అరగంట, సుకన్య అనేలాంటి దిక్కుమాలిన కార్యక్రమాలు కాదు కదా? క్రికెట్ బెట్టింగులో, పేకాట క్లబ్బులో కాదు కదా? బోర్డింగ్ పాసులు చూపించాలని అడగడానికి సిగ్గనిపించడం లేదా?" అంటూ దుమ్మెత్తిపోశారు. గూగుల్ సంస్థను దేశంలో ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా ఏపీకి తీసుకొచ్చిన వ్యక్తి నారా లోకేశ్ అని, అలాంటి వ్యక్తి గురించి, వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తిరుపతి లడ్డూలో చేయాల్సిన ఘోరాలన్నీ చేశారు. మీరు పొర్లు దండాలు పెట్టినా, ఆ పాపంనుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

"పేదలకు చెందిన 8000 బస్తాల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసి, డబ్బులు కట్టేశాను కదా అని చెప్పిన నీకు లోకేశ్ గురించి మాట్లాడే అర్హత ఉందా? అని నానిని నిలదీశారు. గత ఐదేళ్లలో సుమారు రూ.250 కోట్ల ప్రజాధనాన్ని జగన్ సొంత పర్యటనలకు వాడుకున్నట్టు ఆర్టీఐ సమాచారం చెప్తోందని, వ్యక్తిగత పర్యటనల పేరిట లండన్ పర్యటనలన్నీ ప్రజల సొమ్ముతోనే చేసిన విషయం మర్చిపోతే ఎలాగని ప్రశ్నించారు. "2019-20లో రూ.31.43 కోట్లు, 2020-21లో రూ.43 కోట్లు, 2021-22లో రూ.49.45 కోట్లు, 2022-23లో రూ.47.18 కోట్లు, 2023-24లో రూ.50 కోట్లు మొత్తంగా రూ.222.85 కోట్లు విదేశీ పర్యటనల పేరుతో ఖర్చు చేశారు. ఫిక్సిడ్ వింగ్ విమాన సంస్థకు రూ.112.50 కోట్లు, హెలికాప్టర్ రైడ్లకు రూ.87.02 కోట్లు చొప్పున ఖర్చు చేశారు. తాడేపల్లి నుండి తెనాలి వెళ్లడానికి కూడా హెలికాప్టర్ వాడినోళ్లు.. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు" అంటూ మంత్రి రవీంద్ర ఎద్దేవా చేశారు.

"68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని వినియోగించి 20 కోట్లకు పైగా లడ్డూలు తయారు చేసి స్వామి పవిత్రతను దెబ్బతీశారు. ఆ తప్పుని కప్పిపుచ్చడానికి హెరిటేజ్‌పై విమర్శలకు దిగి.. కోర్టులో మొట్టికాయలు తిన్నారు. బిల్ గేట్స్ ఏపీకి రావడాన్నీ విమర్శిస్తున్నారంటే.. మీ బుర్రలు పనిచేస్తున్నాయో లేదో అర్థం కావడం లేదు. పాతికేళ్ల క్రితం బిల్ గేట్స్ రాకతో హైదరాబాద్ ఏస్థాయిలో అభివృద్ధి చెందిందో అంతా చూశాం. ఇప్పుడు గేట్స్ సంస్థ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయంలో సహకారం అందించేందుకు ముందుకొస్తే.. విమర్శలు చేస్తారా?" అంటూ మంత్రి రవీంద్ర ధ్వజమెత్తారు. "వైసీపీ సాగించిన విధ్వంసంనుంచి కూటమి ప్రభుత్వం వికాసానికి నడిపిస్తుంటే.. చూసి ఓర్వ లేక కుట్రలు చేస్తున్నారు. కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా గెలిపించిన ప్రజల్ని మోసం చేస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలి, ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచిస్తోంది. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని తపిస్తున్నాం. జగన్‌రెడ్డికి వెంకటేశ్వర స్వామిపై నమ్మకం లేదు. అన్యమతస్తుడని ఒప్పుకున్నాడు. అలాంటి వ్యక్తికి వెంకన్న గురించి మాట్లాడే కనీస అర్హత లేదు" అని కొల్లు రవీంద్ర వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# కూటమి.. రైతు పక్షపాతి!

- అన్నదాతల శ్రేయస్సుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం..
- బనగానపల్లెలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జనార్దన్ రెడ్డి



నంద్యాల (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతుల శ్రేయస్సు కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. శనివారం బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.65 లక్షలతో నిర్మించిన రెండు వ్యవసాయ గోదాములను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు ప్రయోజనాల కోసమే ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రైతు అనుకూల నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చన్నాయుడికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగావున్న సమయంలో ఈ గోదాములను శంకుస్థాపన చేశామని, దాదాపు రూ 65 లక్షలతో చేపట్టిన గోదాములు 50శాతం తమ హయాంలోనే పూర్తి చేశామన్నారు. తనపై కక్ష సాధింపుతోనే గత ప్రభుత్వం నిర్మాణాలను ముందుకు సాగనివ్వలేదని గుర్తు చేశారు. గతంలో వీటి నిర్మాణం పూర్తి చేయాలని ధర్నాలు సైతం చేసినా.. వైసిపి నేతలు రైతుల బాగోగులు పట్టించు కున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. తిరిగి తాము అధికారం లోకి వచ్చాక పనులు పూర్తిచేసి రైతులకు అంకిత మిస్తున్నామని జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

నేడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు శ్రేయస్సు కోసమే గోదాములు త్వరితగతిన పూర్తి చేశామని వివరించారు. ఈ-క్రాప్ బుక్ చేసుకోని రైతుల పంటలు కొనుగోలు చేయరని గుర్తుచేస్తూ.. ఇప్పటికైనా రైతులు ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. శనగల కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనీస మద్దతు ధర రూ.5875/-కు ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.





## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవాలని చూడడం మహా పాపం: మంత్రి అనగాని



అమరావతి (చైతన్యరథం): చరిత్రలో ఏనాడూ లేని విధంగా శాసనమండలిలో శ్రీవారి చిత్రపటాలను ప్రదర్శించారు.. దేవుడిని రాజకీయ ఆయుధంగా వాడు కోవాలనుకోవడం మహా పాపం అని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యా నించారు. అమరావతిలో ఆయన మీడి యాతో మాట్లాడారు.'శ్రీవారి పేరుతో రాజకీయ లాభం పొందాలనుకునే వారిని ఆ దేవుడి భక్తులు ఎప్పటికీ క్షమించడు. శ్రీవారి భక్తుల మనోభావాలను వైసీపీ నేతలు పదే పదే దెబ్బతీస్తున్నారు. శాసన సభ సమావేశాలకు మాత్రం రారు. వారు రద్దు చేయాలనుకున్న శాసనమండలికి మాత్రం హాజరవుతూ సమావేశాలను అడ్డుకుంటారు. వైసీపీ నేతలకు అటు దేవుడన్నా, ఇటు ఎన్నుకున్న ప్రజలన్నా లెక్కలేదు. దేవుడితో రాజకీయ ఆటలాడు తున్న వారిని ఆదేవుడే శిక్షిస్తాడు' అన్నారు.

## మసీదును సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): మండలం లోని గండ్రాయి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, సీసీ రోడ్ల శంకుస్థాపనకు విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం షేర్ మహమ్మద్‌పేటలోని మసీదును ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి సందర్శించారు. వారిని మత పెద్దలు ముస్లిం సంప్రదాయ రీతిలో ఘనంగా సన్మానించారు. ముస్లిం మత పెద్దలు ఎంపీ శివనాథ్ దృష్టికి కొన్ని సమస్యలను తీసుకెళ్లగా... ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్‌తో కలిసి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లింలకు ఎంపీ, ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, ఏఎంసీ చైర్‌పర్సన్ మల్లెల సీతమ్మ, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర సహ కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, టీడీపీ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షుడు కట్టా వెంకటనరసింహారావు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్‌జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్‌వర్మ, టీఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయిలతో పాటు షేర్ మహమ్మద్ పేట ముస్లిం మత పెద్దలు, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

# దేవుడితో వైసీపీ నీచ రాజకీయం!

- హిందూమత భావనలంటే జగన్‌కు లెక్కలేదు
- కల్తీ నెయ్యి పాపం ఊరకే వదిలిపెట్టదు...
- హెరిటేజ్‌ను విమర్శించి.. మొట్టికాయల తిన్నారు
- జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం



ఏలూరు (చైతన్య రథం): హిందూమత విశ్వాసాలపట్ల, టీటీడీ సంప్రదాయాలు, సంస్కృతిపట్ల జగన్మోహన్ రెడ్డికి ఆదినుంచీ చిన్నచూపేనని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి దుయ్యబట్టారు. శనివారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి కొలుసు మాట్లాడుతూ కలియుగ ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేసారన్నారు. ఇప్పుడు జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే స్వామి ఫొటోలను చెప్పులు, షూలు వేసుకుని నినాదాలిస్తూ రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు, వెకిలివేషాల కేంద్రాలుగా మార్చారని, ఇప్పుడు ఏకంగా దేవుడి ఫొటోలతో దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. శ్రీవారి మాడవీధుల్లో చెప్పులతో తిరిగినప్పుడే హిందూ సంప్రదాయాలపట్ల జగన్‌రెడ్డికి ఉన్న సహజ స్వరూపం బహిర్గతమైందన్నారు. టీటీడీ నిధులను దారి మళ్ళించి తిరుపతి నగరపాలక సంస్థ పేరిట కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. వెంకన్నకిచ్చే తలనీలాలను సైతం వైసీపీ దోపిడీకి అతీతం కాలేదన్నారు. వందలాది దాడులు హిందూ దేవాలయాలపై జగన్ పాలనలో పదేపదే జరుగుతుండేవని గుర్తు చేశారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి హిందూ వ్యతిరేక విధానాలు కొనసాగించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయంలో హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహ ధ్వంసం ఘటనలు జరిగినా.. ఏరోజూ వెళ్లి పరిశీలించ లేదని, బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామికి సతీసమేతంగా పట్టువస్త్రాలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా సమర్పించకుండా సంప్రదాయాలను కాలరాశాడని దుయ్యబట్టారు. అన్యమతస్థుడైన జగన్‌రెడ్డి.. ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా తిరుమల పర్యటించడం, స్వామికి తాను ఒక్కడే పట్టువస్త్రాలు సమర్పించడంపై పండితులు, మేధావులు అభ్యంతరం వ్యక్తం చేసినా జగన్‌రెడ్డి ఏ రోజు ఖాతరు లేదని గుర్తు చేశారు. టీటీడీ నిధులు దారి మళ్లించడమే కాకుండా, వెంకన్న ప్రసాదాన్ని ఎన్నికల ప్రచారానికి వాడుకున్న హీనుడు జగన్ మోహన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. దేవదేవుడితో ఆటలాడినందుకే 11 సీట్లకు పరిమితం చేశారని, అయినా సిగ్గు, బుద్ధి రాలేదని మంత్రి కొలుసు ధ్వజమెత్తారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌లు మాట్లాడుతూ –కల్తీనెయ్యితో మహాపాపానికి పాల్పడిన వైసీపీ.. ఆ తప్పును కప్పిపుచ్చేందుకు హెరిటేజ్‌పై నిందలు మోపుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపిఎస్ఆర్టీసీ విజయవాడ–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాదు, బిజెపి నాయకుడు విక్రమ్ కిషోర్, కూటమి నేతలు పాల్గొన్నారు.

# వ్యర్థాలివ్వండి... నిత్యావసరాలు తీసుకోండి



- గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ నూతన ఒరవడి
- చెత్తకు విలువ కల్పిస్తూ 20 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ
- నిడదవోలు నియోజకవర్గంలో మూడు 'స్వచ్ఛ రథాల'కు పచ్చజెండా ఊపిన మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు (చైతన్యరథం): గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు వ్యర్థాలకు విలువ కల్పించి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛ రథం' కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు రూరల్ మండలాలకు సంబంధించిన మూడు స్వచ్ఛ రథాలను రిబ్బన్ కట్ చేసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

### చెత్తతో వ్యాపారం - ఇంటి వద్దకే నిత్యావసరాలు

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పథకం ప్రత్యేకతను వివరించారు.ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ రథం వాహనానికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజుసీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనెడబ్బాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వ్యర్థాలను ఇస్తే వాటిని తూకం వేస్తారని తెలిపారు. ఆ వ్యర్థాల విలువకు సమానమైన నగదును లెక్కించి... దానికి బదులుగా సబ్బులు, టూత్ పేస్టులు, ఉల్లిపాయలు వంటి సుమారు 20 రకాల నిత్యావసర సరకులను అక్కడికక్కడే అందజేస్తారని వెల్లడించారు. గ్రామాలను చెత్త రహితంగా మారడం, ప్రజలకు ఇంటి వద్దే సరకులు అందించడం, వాహనదారులకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం విజయం సాధించిందన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేస్తున్నామని తెలిపారు. 'స్వచ్ఛ రథం–స్వచ్ఛ సంకల్పం' కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

కార్యక్రమం అనంతరం మంత్రి దుర్గేష్ ప్రజా సమస్యలపై అధికారులతో ఫోనులో మాట్లాడారు. ప్రజలు సమస్య ఏదైనా తమకు తెలిపితే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. శిక్షణ పొందిన మహిళలకు త్వరలోనే కుట్టుమిషన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసు కుంటామని, ఈ అంశాన్ని అసెంబ్లీ, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెల పచ్చదనంపైనే ప్రభుత్వం దృష్టి

- స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్రలో మంత్రి డోలా స్పష్టీకరణ
- ప్రజారోగ్యం పరిశుభ్రతనుంచే సాధ్యమని హితవు



కొండపి (చైతన్య రథం): పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో పాల్గొన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తారని, అందుకే ప్రతి మూడొవ శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత, గ్రామ పరిశుభ్రతే ముఖ్యమన్నారు. స్వచ్ఛరథం ప్రారంభించి ప్రజలకి అవగాహన కలిగేలా ఇంటింటికి తిరిగి పొడి చెత్తను వాహనానికి ఇచ్చి నిత్యావసరాలు తీసుకోవచ్చని సూచించారు. ఒక్కరోజే కాదు, నిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వంతోపాటు ప్రజల భాగస్వామ్యం కచ్చితంగా ఉండాలని కోరారు.

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి కోసం కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా.. చెత్త ప్రాంతాలలో ప్రత్యేక శుభ్రత నిర్వహించారు. స్వచ్ఛాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిత రాయబారుల సేవలకు కొనియాడారు.

జిల్లా పరిషత్ పాఠశాల సందర్శన

జరుగుమల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఈ సందర్భంగా మంత్రి డోలా సందర్శించారు. టెన్త్ పబ్లిక్ పరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉత్తీర్ణతతోపాటు మంచి ర్యాంకులను విద్యార్థులు సాధించాలన్నారు.

*స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిని సందర్శించి.. బయోమెడికల్ వ్యర్థాల ట్రాకింగ్‌కు ఏర్పాటు చేసిన బార్ కోడ్ ఆధారిత వ్యవస్థను మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. ఆస్పత్రిలో పరిశుభ్రత ప్రమాణాల గురించి రోగుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు.*



# ఊపిరిపోస్తున్న సీఎంఆర్ఎఫ్

- పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి శ్రీరామరక్ష
- రూ.25 లక్షలతో నిరుపేదల ఆరోగ్య బీమా
- సంజీవని'తో ప్రజారోగ్యం డిజిటలైజేషన్
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- తూర్పు నాయుడుపాలెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండపి (చైతన్య రథం): అనారోగ్యం కారణంగా ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి స్వామి పేర్కొన్నారు. శనివారం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా చితికిపోకూడదని, ప్రభుత్వంవారికి అండగా నిలుస్తుందన్నారు. కొండపి నియోజకవర్గంలో 58మందికి 31 లక్షల 53 వేల 987 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇచ్చామని, ఇప్పటి వరకు మొత్తం 1524 మందికి 12 కోట్ల 2 లక్షల 56 వేల రూపాయలు ఇచ్చినట్టు తెలిపారు. ఇంత పెద్దమొత్తంలో కొండపి నియోజకవర్గానికి సహకారం అందించిన ముఖ్యమంత్రికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. వైద్యానికి ఖర్చుపెట్టి కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలతో వైద్య బీమా సదుపాయాన్ని తీసుకొస్తున్నట్టు చెప్పారు. బిల్ గేట్స్ సహకారంతో సంజీవిని పథకాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో ప్రజలందరి ఆరోగ్య రికార్డులు ఆన్‌లైన్ చేస్తామన్నారు. దీని ద్వారా ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడ గుర్తించి వైద్యం చేసి ప్రాణాలు కాపాడేలా సంజీవిని పథకం ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే కుప్పంలో 60 వేలమందికి పథకం అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు.

### చెమ్మగిల్లిన మంత్రి కళ్లు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ సమయంలో కొండపికి చెందిన బాసకరుని శేషమ్మ కన్నీరుమున్నీరు అయ్యారు. తన భర్త బాసకరుని సుబ్బారావు 5 నెలల క్రితం ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మరణించడం జరిగిందని, అప్పటినుండి తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని.. ఇప్పుడు మీ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి రావటం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని చెప్పటంతో మంత్రి కళ్లు చెమ్మగిల్లాయి. ఈ సంఘటన ప్రత్యక్షంగా చూసిన అక్కడున్న ప్రజలు ఇంత మంచి మంత్రి తమ నియోజకవర్గానికి ఉండటం తమ అదృష్టమని వ్యాఖ్యానించారు.

# మా స్థలంలో గోడకట్టి మమ్మల్నే బెదిరిస్తున్నారు...





- వైసీపీ నేత అండతో స్థలం ఆక్రమణకు యత్నం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుడి ఆవేదన
- భూమి కొనుగోలు చేసి డబ్బులివ్వడానికి ససేమిరా
- సొంత భూమిని 22ఏ జాబితాలో చేర్చిన వైసీపీ నేతలు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

మంగళగిరి (చైతన్య రథం): నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొండజూటురుకు చెందిన వడ్ల ఫెజిన్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో నేతలకు అర్జీ ఇచ్చి తన గోడు చెపుకున్నాడు. "సొంత స్థలంలో పాలగిరి జయలక్ష్మీ అనే ఆమె గోడను నిర్మించి... అన్యాయంగా తమనే బెదిరిస్తున్నారని వాపోయాడు. పోలీసు స్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగడం లేదని, స్థానిక వైసీపీ నాయకుడు సజ్జల సూర్యనారాయణ రెడ్డి తనకు న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్యను పరిష్కరించాలని ఏపీ సీవోబీ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ సెక్రటరీ పరుచూరి అశోక్‌బాబులకు అర్జీ సమర్పించాడు.

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళుకు చెందిన వుండు రేపన చిన్నప్ప గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. "తుమ్మ చెట్లపల్లిలో సర్వే నెం.226లో ఎం-24 సెంట్లు ఖాతా నెంబరు 673 మరియు ఖాతా నెంబరు 506 (1బి) నమూన (ఆర్.ఓ.ఆర్) ప్రకారం భూమి స్టోరు మోహన కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం పి అండ్ టి కాలనీ, డోరు నెం. 2-282-ఎ-10/2 ఉండే లేట్ చిలక సయ్యద్ పీర్ కుమారుడు చిలక సాహెబ్ పీర్ రూ.15,00,000/- మాట్లాడి సెటిల్మెంటు రూ.4,00,000/-లు అడ్వాన్సు ఇచ్చి రూ.11,00,000/- మూడు నెలలు తరువాత ఇస్తామని.. అగ్రిమెంటు రాశారు. మిగతా డబ్బులు ఇవ్వడానికి చాలా ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై పోలీసు స్టేషన్‌కు వెళ్లినా ఫలితం దక్కలేదని, దీనిపై సత్వర న్యాయం చేయాలని కోరాడు.

కృష్ణా జిల్లా ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన మునిపల్లి బుజ్జి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వ భూమికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారన్నారు. "ఘంటసాల మండలం శ్రీకాకుళం రెవిన్యూ పాప వినాశనం గ్రామపంచాయతీ పరిధిలో 2008లో పేదవారికి నివాస స్థలాల నిమిత్తం గూడవల్లి బసవయ్యకు చెందిన 47సెంట్ల భూమి మరియు వసంతాడ సాంబశివరావు చెందిన 72 సెంట్లు భూమిని మొత్తం ఒక ఎకరం 19 సెంట్లు భూమిని ప్రభుత్వం సేకరించింది. తదుపరి గ్రామానికి చెందిన 42మంది వివిధ వర్గాలవారికి రెండు సంఖ్యలు పట్టాలను ప్రభుత్వాలు ఇచ్చింది. కానీ ఇప్పటివరకు సదరు ఇళ్ల స్థలములను పట్టాల ప్రకారం ఫిజికల్‌గా సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించలేదు. పట్టాలు పొందిన కొంతమంది లబ్ధిదారులు సుమారుగా లేఔట్ ప్రకారం తాత్కాలిక గృహములను ఏర్పాటు చేసుకొని నివసించుచున్నారు. ఇదిలావుంటే, 2019లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గంటసాల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుంపటి నాగేంద్రబాబు మద్దతు మరియు సలహాతో వారి అనుచరులైన గూడవల్లి బసవయ్య, అతని కుమారులు ఏడుకొండలు, నాగరాజులు గ్రామానికి చెందిన గొరిపర్తి రామచంద్రరావు, చావలి కృష్ణ కిషోర్‌ల సహాయంతో ఒక పార్టిషన్ డీడ్ తయారుచేసి రిజిస్టర్ చేయించారు. ఇలా ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపించి అన్యాక్రాంతం చేశారు. దీనికి ఆనాటి వైసీపీ ఎమ్మెల్యే, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుంపటి నాగేంద్ర బాబు అతని అనుచరులు సహకరించనట్లు పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రూపాకుల రవికుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లి గారు రూపాకుల విశాలాక్షికి ప్రభుత్వ స్వాతంత్ర సమరయోధుల కేటగిరలో సర్వే నెం. 358/1లో 6.82 ఎకరాలు ఇచ్చారు. అధికారులకు 1989లో దీనికి డి పట్టా నెంబర్ 771 కూడా ఇచ్చారు. అప్పటి నుంచి ఆ భూమిలో మెక్కలు నాటి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తరువాత వైసీపీ ప్రభుత్వం వచ్చి 22ఏ జాబితాలో చేర్చినట్లు వాపోయారు. దీనిపై ప్రభుత్వం వెంటనే సర్వే జరిపి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని నేతలు హామీనిచ్చారు.

# నిరుపేదల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ దోహదపడుతుంది



నర్సీపట్నం (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నలుగురు లబ్ధిదారులకు రూ.12.31 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ విడతలో మాకవరపాలెం మండలానికి చెందిన ఇద్దరు, నాతవరం మండలానికి చెందిన ఒకరు, నర్సీపట్నం మండలానికి చెందిన ఒకరికి ఈ సహాయం అందించినట్లు చెప్పారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 164 మంది లబ్ధిదారులకు రూ.1.67 కోట్లు మేర ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంద్ర- స్వర్ణాంధ్ర సాధ్యం

**• ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజల భాగస్వామ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలలుగన్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ కార్యక్రమం పార్వతీపురం కేంద్ర ఆసుపత్రిలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో మాట్లాడి పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. తడి పొడి చెత్త డబ్బాలను తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పారిశుధ్యం కోసం ప్రయత్నాలు సాగుతున్నప్పటికీ తగిన ఫలితం లేకపోవడంతో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అత్యంత ఎక్కువ జనాభా గల భారతదేశంలో ప్రజల భాగస్వామ్యం లేకుండా ఇలాంటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేవని స్పష్టం చేశారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచంలోని ఇతర దేశాల్లో పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని మనదేశంలో మాత్రం ఇంకా ఆ వాతావరణం అలవడలేదని పేర్కొన్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆముదాలవలస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పరిశీలించారు. ఆసుపత్రిలోని శుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను ఎమ్మెల్యే సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆసుపత్రుల్లో శుభ్రత పాటించడం ద్వారా రోగులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించవచ్చని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాలపై అధికారులతో చర్చించి, లోపాలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనలో గ్రామాభివృద్ధే లక్ష్యం : ఎంపీ కేశినేని శివనాథ్

**• పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**



జగ్గయ్యపేట (చైతన్యరథం): గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో యానిమల్ హాస్టళ్లు కీలక పాత్ర పోషిస్తాయని, జీడీపీలో రెండో స్థానంలో వున్న ఎన్టీఆర్ జిల్లాను పశుసంపద అభివృద్ధి ద్వారా జీడీపీలో జిల్లాను అగ్రస్థానానికి తీసుకు వెళ్లటానికి ముందడుగని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో శనివారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీకేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, కెడిసిసిబి బ్యాంక్ చైర్మన్ నెట్టం రఘురామ్, విజయడెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వం అందించిన సహకారంతో చిట్టూరి పిచ్చయ్య ఏర్పాటు చేసుకున్న మినీ గోకులం షెడ్డను, బిసి కాలనీలో రూ.70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఎస్సీ కాలనీలో రూ.7 లక్షలతో ఏర్పాటు చేసిన కల్వర్టులు, రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ గోకులం షెడ్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ప్రారంభించటంతో పాటు, అదే విధంగా రూ.15 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకి ఎంపీ కేశినేని శివనాథ్ శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధికి ఊతమిచ్చే పలు పనులు ప్రారంభోత్సవం జరగటంతో ఆ గ్రామప్రజలు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. పంచాయతీ ఆఫీస్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పాలనలో గ్రామాభివృద్ధే లక్ష్యం - ప్రజాసేవే ధ్యేయంగా సాగుతోందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# లబ్ధిదారులకు త్వరలోనే టిడ్కో గృహాలు

**• విశాఖలో సెంట్ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణబాబు**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం ఎటువంటి పురోగతి లేకుండా టీడ్కో గృహాలను, ఒక సెంట్ భూముల్ని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్వీర్యంగా వదిలేయడం చాలా బాధాకరమని ప్రభుత్వ విప్ గణబాబు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నంలో ఒక సెంట్ భూమిని వార్డులైన లబ్ధిదారులకు గణబాబు అందజేశారు. త్వరలో టీడ్కో హౌస్‌కి ఎంపికైన లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఒక సెంట్ భూమి పట్టాలు పొందిన లబ్ధిదారులు గణబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, చిరంజీవి, కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, కంపర ఆనంద్, బంగారు తులసిరామ్, శరగడం అరుణ్, నాగులపల్లి లతకుమార్, కనకకుమార్, పట్నాల అరుణ్‌కుమార్, దాడి సురేష్, పిడుగు మంగ లక్ష్మీ, కవిత, కొల్లిఅప్పారావు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ఎమ్మెల్యే ఎంజిఆర్



పాతపట్నం (చైతన్యరథం): పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుంది నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగులు ముద్దు.. ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో నెలకొన్న ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారు ఆలయం ఆవరణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలను శుభ్రంగా చేసుకోవడం అందరూ బాధ్యతని, అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర సచ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. "స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్" నినాదంతో జరుగుతున్న ఈ ఉద్యమం మన పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణతో హెూం కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తున్నాం



గుంటూరు (చైతన్యరథం): నగరంలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాల సమర్ధ నిర్వహణకు క్లస్టర్, హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో "జీరో లిట్టర్ గవర్నెన్స్" థీమ్‌లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి స్థానిక ఉద్యోగ నగర్ సచివాలయంలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ప్రారంభం, హోమ్ కంపోస్ట్ తయారీ ద్వారా కిచెన్ గార్డెన్ చేస్తున్న గృహాల పరిశీలన, విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రతి ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చుకొని, కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చెత్త సమస్యకు పరిష్కారంతో పాటు ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి ప్రజారోగ్య కార్మికులకే ఇవ్వాలని, రోడ్ల మీద, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, అలా వేసినచో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. నగరాన్ని స్వచ్ఛ, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీరో లిట్టర్ గవర్నెన్స్ థీమ్ కు అనుగుణంగా వార్డ్ ల వారీగా క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు, ప్రతి సచివాలయం పరిధిలోని గృహాల్లో హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తామన్నారు.

# హిందూ ధర్మంపై విశ్వాసం లేని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి

**• మీడియా సమావేశంలో మండిపడ్డ బొడ్డు వెంకటరమణ చౌదరి**



రాజానగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఖరిపై రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మంపై విశ్వాసం లేని వ్యక్తిగా జగన్మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శ్రీవెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జగన్ ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదం, తీర్థం అందించినా వాటిని గౌరవంగా స్వీకరించకుండా పక్కకు పారవేయడం కోట్లాది భక్తుల విశ్వాసాలపై అవమానకర చర్య అని పేర్కొన్నారు. శాసనమండలిలో శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాలతో వైసీపీ ప్రజా ప్రతినిధులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని బొడ్డు వెంకటరమణ చౌదరి ఖండించారు. చెప్పులు ధరించి పవిత్రమైన దైవ చిత్రపటాలను తీసుకురావడం హిందూ సంప్రదాయాలను అవమానించడమేనని, భక్తుల భావోద్వేగాలను కించపరిచే చర్య అని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై జరిగిన దాడులు, అంతర్వేది మరియు రామతీర్థం ఆలయాల్లో జరిగిన విగ్రహాల ధ్వంసం ఘటనలను ప్రజలు మర్చిపోలేరని ఆయన స్పష్టం చేశారు. సనాతన ధర్మంపై జరిగిన ఈ దాడులు హేయమైనవని పేర్కొన్నారు. సొంత మతాన్ని ఆరాధిస్తూ, పరమతాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ మహోన్నత సిద్ధాంతాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. వైసీపీ నాయకుల ప్రవర్తన మాత్రం బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ప్రజలు వైసీపీని తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ ఆ పార్టీ నేతల్లో అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించకపోతే రాష్ట్ర ప్రజలు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. సనాతన ధర్మం, హిందూ ధర్మం, శ్రీవెంకటేశ్వరస్వామిపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రజలంతా ఖండించి తిప్పికొట్టాలని బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపు ఇచ్చారు.

# చింతలపూడి-ఏరియా హాస్పిటల్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ

**•రోగులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**




చింతలపూడి (చైతన్యరథం): పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను నేరుగా కలుసుకుని, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందన వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పారిశు ద్ధ్య చర్యలు చేపట్టాలని, రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి విభాగంలో సమన్వయంతో పని చేయాలని సంబంధిత వైద్యశాఖ అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ అనంతరం.. మాట్లాడుతూ... స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమం లక్ష్యం ఆసుపత్రుల వంటి ప్రజావసర కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందించడమేనని తెలిపారు. పారిశుద్ధ్యం మరియు వైద్య సేవలలో ఎక్కడా లోపాలు లేకుండా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోగుల గౌరవం, ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజల. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, చింతలపూడి ఏరియా హాస్పిటల్‌ను మరింత మెరుగైన కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్‌తో పాటు ఆస్పత్రి సిబ్బంది మున్సిపల్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీ మంజూరు



కొవ్వూరు (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు చొరవతో కొవ్వూరు మండలం మద్దూరులంక గ్రామానికి చెందిన ఆకుల వీర వెంకట సత్యనారాయణ సతీమణి ఆకుల రాజకుమారి అనారోగ్య కారణంగా రాజమండ్రిలోని డెల్టా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీ నిధుల కోసం మంజూరు చేసుకోగా సీఎంఆర్‌ఎఫ్ కింద బాధితులకు రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందించారు. అత్యవసర సమయంలో పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపని చిన్ని, అర్జిల్లి రామకృష్ణ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అధిష్ఠానం ఆదేశాల మేరకు రాజమహేంద్రవరంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అమలవుతున్న బయోమెడికల్ వ్యర్థాల ట్రాకింగ్‌నకు సంబంధించిన బార్కోడ్ ఆధారిత సిస్టమ్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలను వేరు చేయడం (సెగ్రిగేషన్) విధానాన్ని... వాటిని నిర్ణీత ప్రాసెసింగ్ కేంద్రానికి ప్యాకింగ్ చేసి తరలించే ప్రక్రియను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలోని శుభ్రత ప్రమాణాలు మరియు పరిశుభ్రతపై రోగులు మరియు పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు.

# దేవుడితో రాజకీయం జగన్ పతనానికి నాంది

**•పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి... లేదంటే స్వామి ఆగ్రహానికి గురికాక తప్పదు : ఎమ్మెల్యే వేగేశన**



బాపట్ల (చైతన్యరథం): దేవుడితో రాజకీయం జగన్ పతనానికి నాంది అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వ్యాఖ్యానించారు. జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి, భయం లేదని, హిందువుల మనోభావాలంటే వారికి లెక్కేలేదని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆయన బాపట్లలో మీడియాతో మాట్లాడుతూ... దేవదేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసీపీ నేతలు దిగజారరని, జగన్మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఫొటోలను చెప్పులు, షూలు ధరించడమే కాకుండా శ్రీవారి చిత్రపటాలను విసిరి పారేయడం దారుణమన్నఆరు. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు, వెకిలివేషాల కేంద్రాలుగా మార్చిన వైసీపీ... ఇప్పుడు ఏకంగా దేవుడి ఫొటోలతో దిక్కుమాలిన రాజకీయాలు చేస్తుందన్నారు. హిందూమత విశ్వాసాల పట్ల, తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్మోహన్‌రెడ్డికి మొదటి నుంచి చిన్నచూపేనని, పరమపవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్న లాగా జగన్ రెడ్డి వ్యవహరించారని దుయ్యబట్టారు. శ్రీవారి ఆలయంలో శ్రీవారి నామస్మరణ తప్ప మారేది వినిపించదని, అటువంటి పవిత్ర ప్రదేశంలో జగన్మోహన్‌రెడ్డి చినమ్మ చేత "జగన్ రెడ్డి రక్షక గోవింద" అని పొగిడించుకుని శ్రీవారిని అవమానించి కోట్లాదిమంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని అన్నారు. శ్రీవారు నడయాడు ప్రదేశమైన మాడవీధుల్లో చెప్పులతో తిరిగి జగన్మోహన్‌రెడ్డి తనకు స్వామివారి పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుకున్నాడని, టీటీడీ ఆస్తులను రాజకీయ అవసరాలకు గత ఎన్నికల్లో ఉపయోగించుకున్నారు. ఎన్నికల ప్రచారాల్లో కరపత్రంలా లక్షల లడ్డూలను వైసీపీ నాయకులు పంచారు. టీటీడీ నిధులను దారి మళ్ళించి తిరుపతి నగరపాలక సంస్థ పేరిట కోట్ల రూపాయిలు దోచుకున్నారు. వైసీపీ పాలనలో టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు, టీటీడీ వెబ్ సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్ సైట్ లింక్ పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచడం వంటి అనేక ఘటనలు తిరుమల పవిత్రతను దెబ్బతీశాయని మండిపడ్డారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వారు ఎవరూ ఆయన శిక్ష నుంచి తప్పించుకోలేరని, చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని లేదంటే ఆ స్వామి వారి ఆగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**• విజయవాడలో సమస్యల పరిష్కారం కోసం భారీగా తరలివచ్చిన ప్రజానీకం**



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్ డేవిడ్ వీధి బాపిస్ట్ పాలెంలో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పశ్చిమనియోజకవర్గ టిడిపి నాయకులతో కలిసి 35వ డివిజన్ అధ్యక్షులు షేక్ నంద కుమారి ప్రజా దర్బార్ నిర్వహించారు.. ఈ ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలిరావటం జరిగింది. టీడీపీ నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరగా, అధికారులు కొన్ని సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్‌లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా అర్జీలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేవుడితో రాజకీయం చేయడం మహాపాపం

**●శ్రీవారిని రాజకీయాలకు వాడుకున్నవారిని కాలం ఎలా శిక్షించిందో చరిత్రచూస్తే తెలుస్తుంది**

**● మండలిలో వైసీపీ కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టిస్తోంది... మండిపడ్డ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని తమ రాజకీయ ఆయుధంగా... అంశంగా వాడుకోవాలనే ఆలోచన వైసీపీకి రావడం మహాపాపం.. దుర్మార్గమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. శాసనసమండలిలో శుక్రవారం వైసీపీ సభ్యులు చేసిన మహాపచారానికి ప్రాయశ్చితంగా శనివారం పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కూటమినాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**శ్రీవారిని రాజకీయాలకు వాడుకున్నవారిని కాలం ఎలా శిక్షించిందో చరిత్రలో చూశాం..**

హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీయాలన్న కుట్ర రాజకీయాల్లో భాగంగానే వైసీపీ నిన్న మండలిలో అలా వ్యవహరించిందన్న ప్రత్తిపాటి.. తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించిన అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగకూడదు. ఆ అంశం ప్రజల్లోకి వెళ్లకూడదన్న కుతంత్రంతోనే వైసీపీ దేవునితో రాజకీయాలు చేస్తోందన్నారు. మండలిలో తమకు బలం ఉందనే కల్తీనెయ్యి అంశాన్ని వైసీపీ పక్కదారి పట్టిస్తోందన్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకోసమే సంబంధం లేని హెరిటేజ్ సంస్థను వైసీపీ తెరపైకి తెచ్చిందన్నారు. కేవలం రాజకీయంగా లబ్ధి పొందాలన్న దురాలోచనతోనే వైసీపీ శ్రీవారి ఫోటోలతో పెద్దలసభలో క్షమించరాని పాపానికి ఒడిగట్టిందన్నారు. తనతో రాజకీయాలు చేసేవారిని.. చేసినవారిని శ్రీవారు ఎలా శిక్షించారో కాలమే సమాధానం చెప్పిందని, చరిత్రలోని సంఘటనలే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**వైసీపీ సభ్యుల తీరును ఉపేక్షిస్తే.. దేవుడు కూడా క్షమించడు**

దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయంగా ప్రయోజనం పొందాలనే దుర్మార్గపు ఆలోచనలకు ఇకనైనా వైసీపీ ఫుల్ స్టాప్ పెట్టాలని, హెరిటేజ్ సంస్థపై రాజకీయ విమర్శలు మానుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రకు నందిగామలో కొత్త ఊపిరి



నందిగామ (చైతన్యరథం): స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నందిగామ పట్టణం ఏడవ వార్డు హరిజనవాడలో పారిశుద్ధ్య పనుల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ అధికారులు మరియు కూటమి నేతలు, పారిశుద్ధ కార్మికులతో కలిసి వీధుల శుభ్రత, చెత్త తొలగింపు, కాల్వల శుభ్రపరిచే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం లక్ష్యం కేవలం శుభ్రతకే పరిమితం కాదని, ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడమేనని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమైనవని పేర్కొంటూ, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హరిజనవాడ ప్రాంతంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పారిశుద్ధ్యానికి సంబంధించిన చిన్నచిన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రతి ఇంటి నుంచే శుభ్రత ప్రారంభమవ్వాలని, చెత్తను వేరు వేరు చేసి సక్రమంగా నిర్వహించడంలో ప్రజల సహకారం కీలకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభ్రతకు తమ వంతు బాధ్యత నిర్వర్తించారు. నందిగామ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం మరింత ప్రేరణగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# దేవుడి చిత్రపటాలతో రాజకీయాలు తగవు : గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు శ్రీవెంకటేశ్వర స్వామి చిత్రపటాలను రాజకీయ ప్లకార్డుల్లా ఉపయోగించడం, అనంతరం వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం సరికాదని, చిత్రపటాలతో రాజకీయాలు తగవని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విమర్శించారు. శాసన మండలిలో వైసీపీ సభ్యులు తీరును నిరసిస్తూ శనివారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకులు గాదిరెడ్డి అమ్ములు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ మాట్లాడుతూ... శ్రీవారి దేవుడి చిత్రాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. హిందువుల ఆరాధ్య దైవాల చిత్రపటాలను శాసన మండలిలో ప్లకార్డుల్లా ప్రదర్శించి, నిరసన ముగిసిన తరువాత ఆ చిత్రాలను కుర్చీలు, టేబుళ్లపై వదిలేసి వెళ్లిపోవడం మరింత అవమానకరమని ఆమె విమర్శించారు. నాడు అధికార దుర్వినియోగం, నేడు రాజకీయ మనుగడ కోసం దేవుడిని అడ్డం పెట్టుకుని నాటకాలు ఆడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ లడ్డును కల్తీ చేసి కళ్లకు అద్దుకుని తినే ప్రసాదాన్ని అనుమానంతో తినేలా చేశారని, టీటీడీ దేవస్థానంలో అన్యమత ప్రచారం చేశారన్నారు. జగన్ తన సొంత పిన్నితో జగన్ రక్షక గోవిందా అని ఏకంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అనిపించుకుని, దేవుణ్ణి అవమాన పరుస్తూ జగన్ తనని పొగిడించుకోడం, దీన్ని బట్టే వారికి హిందూ మతంపై ఎటువంటి గౌరవం ఉందో తెలుస్తుంది అన్నారు. 42 ఏళ్ల క్రితం సిక్కులు ఎంతో పవిత్రంగా భావించే అమృత్ సర్ లోని స్వర్ణదేవాలయంలో దాగిన మిలిటెంట్లను పట్టుకునేందుకు ఆపరేషన్ బ్లూ స్టార్ నిర్వహిస్తే.. ఆ తర్వాత పర్యవసానాలు అందరికి తెలుసునన్నారు. మత విశ్వాసాలను ఎప్పుడైనా గౌరవించాలని హితవు పలికారు. వైసీపీ ఎమ్మెల్సీలు ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని గద్దె అనురాధ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోలపల్లి గణేష్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ, విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయం బోర్డ్ మెంబర్ అవ్వారు బుల్లాబ్బాయి లతో తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే నా లక్ష్యం

**◆ పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యార్లగడ్డ శ్రీకారం**



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. బుద్దవరం గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దశాబ్దకాలంగా గన్నవరం, బుద్దవరం, కేసరపల్లి ప్రాంతాల్లో ప్రజలను వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపానని తెలిపారు. ప్రత్యేక వాహనం ను కొనుగోలు చేసి, పేరుకుపోయిన చెత్తను గుంటూరు జిందాల్ ప్లాంట్‌కు తరలించడం ద్వారా ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి అడ్డుకట్ట వేశామని వివరించారు. విజయవాడ రూరల్ మండల పరిధిలోని రామవరప్పాడు వంటి పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వల్ల పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామవరప్పాడు పంచాయతీలో దాదాపు రూ. 4. 5 కోట్లు దోచుకున్నారని, దీనిపై ఇప్పటికే అధికారులు నోటీసులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో రామవరప్పాడుతో పాటు మరో 8 గ్రామాలను విలీనం చేయాలని ముఖ్యమంత్రిని కోరానని, తెలిపారు. కృష్ణా యూనివర్సిటీకి నైనవరంలో స్థలం కేటాయింపు వేగవంతం చేయాలని అసెంబ్లీలో కోరినట్లు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.

# అభినవ రాబిన్‌హుడ్ వంగవీటి మోహన రంగా

**◆పెండ్యాల గ్రామంలో వంగవీటి రాధాతో కలిసి రంగా విగ్రహావిష్కరణ చేసిన మంత్రి దుర్గేష్**



నిడదవోలు (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా పెద్దోడిని కొట్టి పేదోడికి పెట్టిన "ఆధునిక రాబిన్ హుడ్" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం నిడదవోలు రూరల్ మండలం పెండ్యాల గ్రామంలో వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధాతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ రంగా విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ... వంగవీటి మోహన రంగా అందరివాడని, ఆయన పేరు వింటేనే నేటికీ యువతలో ఒక ప్రత్యేకమైన ఉత్తేజం వస్తుందని పేర్కొన్నారు. కేవలం మూడున్నరేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, 50 ఏళ్లు పదవిలో ఉన్నవారు కూడా సాధించలేని ప్రజాభిమానాన్ని ఆయన సొంతం చేసుకున్నారని తెలిపారు. కులమతాలకు అతీతంగా పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి పోరాడిన నిజమైన ప్రజా నాయకుడు రంగా అని అభివర్ణించారు. "పులి కడుపున పులే పుడుతుంది" అన్నట్లుగా వంగవీటి రాధా కూడా తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, నిస్వార్థంగా ప్రజాసేవ చేయడం ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. రంజిత మానస ప్రమోద చిహ్నంగా ఉద్భవించిన నాయకులు వంగవీటి మోహన రంగా అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. . తన చివరి శ్వాస వరకు పేదల కోసం బతికిన ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా అన్నారు. తండ్రిలాగే తనయుడు వంగవీటి రాధ రాష్ట్రస్థాయి నాయకుడుగా ఎదగాలన్నదే తన ఆకాంక్షని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తన దగ్గరకు వచ్చే వారు ఎవరని చూడకుండా వచ్చిన వారు పేదవాడైతే చాలు, కష్టంలో ఉంటే చాలు వారి సమస్య విని ఎంతటి పెద్దోడితో అయినా పోరాడి సమస్యకు పరిష్కారం చూపిన నిజమైన నాయకులు రంగా అన్నారు. ఆయన పేదల పక్షపాతి కాబట్టే రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. ఏ మూలన రంగా విగ్రహం పెట్టినా తనకు కుదరదు, రాను అని చెప్పలేదని ఆయన తనయుడు రాధ గురించి వివరించారు. తాను గతంలో ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యానంటే అందులో నాటి ఎమ్మెల్యేగా పనిచేసిన రాధా ఓటు ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తాను వంగవీటి మోహన రంగ మార్గదర్శకత్వాన్ని తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాజకీయాల్లో తన జీవితాన్ని కొనసాగిస్తున్న నాయకుడిని అన్నారు. గత నెలలో ఇదే గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేశానన్నారు..ఈ ఇద్దరి విగ్రహాల ఆవిష్కరణ తనకు దొరికిన అదృష్టం అన్నారు. ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు రూరల్ మండలాల అభివృద్ధికి, నిడదవోలు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి దిశగా కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో చిత్తూరు అభివృద్ధి

## ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వెల్లడి



చిత్తూరు (చైతన్యరథం): జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతోనే చిత్తూరు నగర సమగ్రాభివృద్ధి సాధ్యమని, ఆ దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నగర పరిధిలోని 4వ డివిజన్ లాయర్స్ కాలనీలో 19-30 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువలను శనివారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. అంతకుముందు లాయర్స్ కాలనీకి చేరుకున్న ఎంపీ ఎమ్మెల్యేకు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం సీసీ రోడ్లు, మురుగు కాలువల ప్రారంభోత్సవ అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కేంద్రమైన చిత్తూరు ప్రగతి పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఇందులో భాగంగానే తాము చిత్తూరు నగర సర్వతో ముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలను చేపట్టి దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చూడ చైర్పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, టీడీపీ సీనియర్ నేత కాజూరు బాలాజీ, టీడీపీ రాష్ట్ర మహిళా నేత వైవీ రాజేశ్వరి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ యాదవ్, ఆడిటర్ కేశవులు నాయుడు ,టిడిపి నాయకులు గురజాల సురేష్, టీడీపీ నగరాధ్యక్షులు నరేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, కార్పొరేటర్లు ఇందు, వాణిజ్య విభాగం అధ్యక్షులు టీఆర్ జనార్దన్ నాయుడు, వార్డు టీడీపీ ఇంచార్జ్ నాగలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చదువుతోనే యానాదుల జీవితాల్లో మార్పు

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

గొలగమూడి (చైతన్యరథం): యానాదుల కుటుంబాల్లో మార్పు చదువుతోనే సాధ్యమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గొలగమూడిలో శనివారం చెంచులక్ష్మి యానాదుల జాగృతి సేవాసమితి, సింహపురి వైద్య సేవ సమితి, జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన వెంకటేశ్వర స్వామికి యానాదుల 4వ సమారాధన కళ్యాణోత్సవంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ముందుగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. యానాదుల సమారాధన లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గతంలో 2018, 2022లో జరిగిన కార్యక్రమాల్లో తాను పాల్గొన్నట్లు చెప్పారు. తిరుమలకు వెళ్లలేనివారి వద్దకే దేవ దేవుడిని తీసుకువచ్చి శ్రీనివాస కల్యాణం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దాదాపు 350 మంది యానాదులు గోవింద మాల వేసి హిందూ ధర్మాన్ని ఇంటింటా ప్రచారం చేశారని చెప్పారు. యానాదుల జీవితాలు బాగు పడాలంటే తప్పకుండా తమ పిల్లలకు చదువు చెప్పించాలని, చదువు మాత్రమే వారికి ఇవ్వగల ఆస్తి అన్నారు. అలాగే మద్యపానానికి దూరంగా ఉండాలని చెప్పారు. ఈ మాట ఒక అన్నలాగా, తమ్ముడిలాగా, కుటుంబ సభ్యుడిలా చెబుతున్నానని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 9190 కోట్లు కేటాయించారని, అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ తాను కోవూరు ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో యానాదుల అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. యానాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానని, దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచనలతో యానాదుల చదువులకు అండగా నిలిచేందుకు ముందుకు సాగుతున్నామన్నారు. ఐటీడీఏ కమిటీలో తాను మెంబర్ గా ఉండటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీనిద్వారా యానాదుల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరూ వృద్ధిలోకి రావాలనే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు, వందలాది మంది యానాదులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట పెన్నిధి

## నెల్లూరు రూరల్ టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో 21 మందికి 17 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట సంజీవనిగా నిరుపేదల ప్రాణరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 441 మందికి 4 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మాటమీద నిలబడే ప్రభుత్వం తమదని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



మార్కాపురం (చైతన్యరథం): కొమరోలు మండలం తాటిచర్ల తాటిచర్ల పంచాయతీ నందు ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి మరో ముందడుగుగా శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఫ్యాక్టరీని ప్రారంభించారు. కార్యక్రమంలో కంబం గిద్దలూరు మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ లు పూనూరి భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ప్రారంభోత్సవంలో భారీగా పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు అందరూ సహకరించాలి

## స్వచ్ఛ రథాలను పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. దగదర్తి, బోగోలు మండలాలకు మంజూరు అయిన 34 స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా బోగోలు, దగదర్తి మండలాల్లోని వివిధ గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. స్వయంగా రిక్షాను నడిపి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, దగదర్తి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హోమియో ఆసుపత్రి పనులకు శ్రీకారం!



నెల్లూరు, ఫిబ్రవరి 21: నగరంలోని 47వ డివిజన్ పరిధిలో ఊపొందుకున్న అభివృద్ధి కార్యక్రమాలు. ఇటీవల కామాటి వీధి లో మంత్రి నారాయణ సార్ చేతుల మీదుగా ప్రారంభమైన హోమియో ఆసుపత్రి పనులు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో.. 47 డివిజన్ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ప్లింత్ కాంక్రీట్ పనులను శనివారం ప్రారంభించారు. ాజు కల్లిపల్లి చిరంజీవి, కాంట్రాక్టర్ వెంకటకృష్ణారెడ్డి పర్యవేక్షణలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, టీఎన్టీయూసీ నగర ఉపాధ్యక్షుడు, సురేందర్ సింగ్, బూత్ ఇంచార్జీలు కంచి కృష్ణ, నీలకంఠ మునికృష్ణ, మురళి రెడ్డి, శ్రీమంతుల శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రి నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. డివిజన్‌లో వైద్య రంగ అభివృద్ధికి ఇది కీలక అడుగుగా నాయకులు పేర్కొన్నారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ, ఏపీఓ, ఉపాధి హామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి ఆరా తీశారు. సీసీ రోడ్లు, డ్రైన్లు అలాగే ఉపాధి హామీ కింద సాగుతున్న పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటి వరకు గడువు ఉందన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. అప్పుడే మనం కొత్తగా నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టవచ్చన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో పలు పనులకు సంబంధించి నిధులు కావాలని కోరినట్టు చెప్పారు. త్వరలో అవి కూడా వచ్చే అవకాశం ఉందని ప్రస్తుతం జరుగుతున్న వాటిని వేగవంతం చేయాలన్నారు. అంతకముందు ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 36మందికి రూ36.60లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కష్టసమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 19నెలల్లో రూ. 8కోట్ల 75లక్షలు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ ద్వారా అందజేసినట్టు తెలిపారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ స్థాయిలో ఎప్పుడూ సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే స్పందిస్తున్నారని నియోజకవర్గ ప్రజల తరుపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.



# చెత్తరహిత నగర సాధనకు కలిసిరావాలి

ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని 24వ డివిజన్ పీవీఆర్ బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టి చెత్త ఊడ్చారు. పీవీర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జనార్దన్ రావు మాట్లాడుతూ చెత్త రహిత కార్పొరేషన్ సాధించడానికి అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా పాటిస్తూ, పరిశుభ్రత, ప్రజారోగ్యం ప్రజాభాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలు జరుగుతోందని తెలిపారు. కార్యక్రమ నేపథ్యం రాష్ట్రంలో శానిటేషన్ రంగంలో సాధించిన ప్రగతిని మరింత బలోపేతం చేస్తూ, మిగిలి ఉన్న లోపాలను పూర్తిగా తొలగించడమే లక్ష్యంగా కార్యక్రమం రూపొందించారన్నారు. జీరో – వేస్ట్ జీవనశైలిపై పాఠశాల, కళాశాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేసారు. ప్రజలు రోడ్లపైన, కమర్షియల్ ఏరియాలో చెత్త వేసే చర్యలను నిరోధించాలన్నారు. ఉల్లంఘనలకు జరిమానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నగరంలో పచ్చదనం, పరిశుభ్రత పెంపునకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరావు, ప్రజాప్రతినిధులు, నాయుకులు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో సందడిగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర

## పాల్గొన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): "స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా "స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. మొదటగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశమయ్యారు. వారి పని విధానం, వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ, బార్‌కోడ్ విధానంలో వ్యర్థాల ట్రాకింగ్ అమలు, బయోమెడికల్ వ్యర్థాల వేరు చేయడం సక్రమ పారవేసే విధానాలు కచ్చితంగా పాటిస్తున్నారో లేదో పరిశీలించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ గదులను ప్రారంభించారు. ఆపరేషన్ సౌకర్యాలు, మెడిసిన్ రూమ్, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి, శిశు సంరక్షణ వార్డులు, నిర్మాణంలో ఉన్న ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించారు. తదుపరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ హెచ్‌డీసీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, హెచ్‌డీసీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు

చిత్తూరు (చైతన్యరథం): నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ మేళాలను నిర్వహిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తోందని చెప్పారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి నగర మేయర్ అముద ముఖ్య అతిథులుగా హాజరెయ్యారు. డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, కార్పోటరేటర్ అశోక్ అతిథులుగా పాల్గొన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు.( పభుత్వ సహకారంతో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఔత్సాహిక యువతి, యువకులు సద్వినియోగం చేసుకోసుకుని, తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యేలు యువత సూచించారు.

# నిజాయితీకి నిలువుటద్దం మాజీ సీఎం దామోదరం సంజీవయ్య

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నివాళులు



మడకశిర (చైతన్యరథం): పట్టణంలోని సదాశివపురం నగర్‌లో శనివారం వాడులోని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. రాధమ్మ, మహిళలు ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజుకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి సత్యసాయి జిల్లా అధ్యక్షులు ,టీటీడీ బోర్డు మెంబర్,ఎమ్మెల్యే మడకశిర రాజు, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో దళితులందరూ గర్వించదగ్గ వ్యక్తి మహోన్నతమైన వ్యక్తి నిజాయితీకి మారుపేరు తాను సీఎం ఉమ్మడి రాష్ట్రానికి సీఎం అయిన తన కుటుంబం పేదరికంలో ఉన్న విలువలను ఎక్కడ వదులుకోకుండా నిజాయితీ మార్గాన్ని ఎంచుకున్న వ్యక్తి నీతి నియమంతో పరిపాలించినటువంటి ఒక సంఘం సంస్కర్త మాజీ సీఎం దామోదరం సంజీవయ్య అంటూ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిడిపి బోర్డ్ మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కొనియాడారు .

# కార్యకర్తల కష్టాలో అండగా టీడీపీ

కొత్త చెరువు (చైతన్యరథం): మీ కష్టాల్లో టీడీపీతో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడూ అండగా నిలబడుతుంది. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు లో టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ కుమారుడికి ఇటీవల వివాహం జరగడంతో ఆమె నివాసానికి వెళ్లి పెళ్లి కుమారుడు ఆంజనేయులు ,పెళ్లి కుమార్తె నవ్య సాయి నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. టీడీపీ అభివృద్ధికి టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ ఆమె భర్త బాబు కష్టపడి పనిచేసే కార్యకర్తలు అని కొనియాడారు. కొత్త చెరువులో వెంకట గారి పల్లి చెందిన ప్రసాద్ సతీమణి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. తండ్రి శ్రీనివాసులను పరామర్శించి జ్యోతి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బీసీ కాలనీలో టిడిపి కార్యకర్త గూడా శ్రీనివాసులు సతీమణి కళావతి కిడ్నీ సమస్యతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు చెందిన టిడిపి నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ పాలకవర్గ సభ్యుడు మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సహకార సొసైటీ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, అంబులెన్స్ రమేష్ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ కొత్తచెరువు మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## దక్షిణ కరోలినాలో మార్చి 28న
# 'టాస్క్' ఆర్ట్ కాంపిటీషన్

సౌత్ కరోలినా: తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ కరోలినా (టాస్క్) ఇర్మో బ్రాంచ్ లైబ్రరీ సహకారంతో 'టాస్క్' ఆర్ట్ కాంపిటీషన్ 2026' నిర్వహించనున్నారు. ఈ ఏడాది 'తెలుగు వైబ్స్' అనే ప్రత్యేక ఇతివృత్తంతో తెలుగు సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీలు మార్చి 28 శనివారం ఉదయం 10 గంటలకు ఇర్మో బ్రాంచ్ లైబ్రరీ (6251 St. Andrews Rd., Columbia, SC-29212)లో ప్రారంభమవుతాయి.

ప్రవేశం: ఈ పోటీల్లో పాల్గొనడానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదు.

విభాగాలు: ఎలిమెంటరీ, మిడిల్, హైస్కూల్, అడల్ట్స్.

మాధ్యమం: కేవలం చేతితో గీసిన చిత్రాలను మాత్రమే అనుమతిస్తారు. డిజిటల్ మాధ్యమంలో రూపొందించిన వాటికి అవకాశం లేదు.

చిత్రం సైజు 11" X 14"కు మించకూడదు.

పోటీదారులు ఆర్ట్ మెటీరియల్‌ను సొంతంగా తెచ్చుకోవాలి.

ప్రతి విభాగం నుంచి ఒక విజేతను ఎంపిక చేస్తారు.

విజేతలకు ఏప్రిల్ 18, 2026న జరిగే టాస్క్ గ్రాండ్ ఉగాది వేడుకల్లో బహుమతులు, ధ్రువపత్రాలు అందజేస్తారు.

పాల్గొన్న ప్రతి ఒక్కరి చిత్రాన్ని ఉగాది ఉత్సవాలతో పాటు టాస్క్ సోషల్ మీడియా వేదికలపై ప్రదర్శిస్తారు.

అనంతరం చిత్రాలను తిరిగి అందజేస్తారు.

ఈ కార్యక్రమాన్ని టాస్క్ ప్రెసిడెంట్ సత్య కోగంటి, కల్చరల్ సెక్రటరీ వాణి మూర్తి వడ్లమాని పర్యవేక్షిస్తున్నారు. ఆసక్తి గల వారు http://tiny.cc/tascart/ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు tasc4events@gmail.com లేదా (803) 200–2624 నెంబరును సంప్రదించవచ్చు. tascus.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# సంగీత సాహిత్య సమలంకృతే

## అలరించిన 'పద్యంతో నా ప్రయాణం'
### ఘనంగా టాంటెక్స్ 223వ సాహితీ సదస్సు

డాలస్ (టెక్సాస్): ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం, టాంటెక్స్ సాహిత్య వేదిక 'నెల నెలా తెలుగు వెన్నెల" 223వ సాహిత్య సదస్సు డాలస్ టెక్సాస్ నగరంలోని సమావేశ మందిరం వేదికగా అద్భుతంగా జరిగింది. 'పద్యంతో నా ప్రయాణం' అంశంపై ముఖ్య అతిథి త్యాగరాజు ఎల్లంరాజు ప్రసంగం సాహితీ ప్రియులను అలరించింది. సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడా స్వాగత వచనాలు పలుకుతూ సాహిత్య వేదిక గత 18 ఏళ్ళుగా క్రమం తప్పకుండా ప్రతి మూడో ఆదివారం సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా తెలుగు భాష, సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఎందరో మహామహులు ఈ వేదికని అలంకరించారని, ఎన్నో సాహిత్య ప్రక్రియల ప్రదర్శన జరిగిందని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమ నిర్వహణ తనకెంతో తృప్తినివ్వడమే కాక, ఎంతోమంది సాహితీ ఉద్దండులతో సాన్నిహిత్యం కలిగించిందన్నారు.

ముఖ్య అతిథి త్యాగరాజు ఎల్లంరాజు మాట్లాడుతూ నరసరావుపేటలో మ్యాథ్స్, సైన్స్ టీచర్‌గా పనిచేసి 2020 లో రిటైర్ అయ్యానన్నారు. భాషలు, కళలపై చిన్నప్పటి నుంచే ఉన్న మక్కువతో సాంఘిక నాటికలు, నాటకాల్లో, పౌరాణికాల్లో నటునిగా, ఏకపాత్రాభినయం, బుర్రకథ, హరికథ మొదలైన రంగాల్లో కృషి చేశానని చెప్పారు. అజంత భాష అయిన తెలుగుకే పరిమితమైన పద్యం, అవధాన విశిష్ట ప్రక్రియలు మాధుర్య గాంభీర్యాలతో మనని తరాలుగా ఆకట్టుకుంటున్నాయన్నారు. సంగీతం ప్రత్యేకంగా నేర్చుకోలేదు కానీ అనుభవం రీత్యా రాగ స్వభావ జ్ఞానం, స్వరపరిచి ఆలపించే అనుభవం ప్రాప్తించాయి. ఈ అనుభవంలో భాగంగా



కరుణశ్రీ తపోభంగములోని కొన్ని పద్యాలకి అలాగే వారి అబ్బాయి బాపూజీ భరతధీర శతకంలోని కొన్ని పద్యాలకి తను కట్టిన బాణీలో మధ్యమావతి, బృందావన సారంగ రాగాల్లో పాడి అలరించారు. శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర శతకంలోని కొన్ని పద్యాలను అభేరి, రేవతి, పీలు, సింధుభైరవి రాగాల్లో తను కట్టిన బాణీల్లో రాగయుక్తంగా పాడి అందరినీ భక్తి పారవశ్యంలో ముంచారు.



రాధా కాశీనాథుని... ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకంలోని కొన్ని పద్యాలను పద్య సౌగంధం శీర్షికలో పాడి అవి తనకెందుకు ఇష్టమో వివరించారు. లెనిన్ వేముల నన్నెచోడ మహాకవి కుమారసంభవంలో రాసిన చతుర్విధ గర్భ కంద పద్యాన్ని వివరించారు. సాహితీ ప్రియులనందరినీ భాగస్వాములను చేస్తూ గత 90 మాసాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి ధారావాహిక " మన తెలుగు సిరిసంపదలు" అందరినీ ఆకట్టుకున్నాయి. పర్వదినమైనా సరే స్థానిక సాహితీమిత్రులు ప్రత్యక్షంగాను, జూమ్‌లోను పెద్ద సంఖ్యలో పాల్గొని సభని జయప్రదం చేశారు.

కార్యక్రమంలో సంస్థ పూర్వాధ్యక్షుడు ప్రసాద్ తోటకూర, సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, నరసింహారెడ్డి ఊరిమిండి, సతీష్ బండారు, చినసత్యం వీర్నపు, ఆనంద మూర్తి కూచిభొట్ల, లలితా మూర్తి కూచిభొట్ల, ప్రస్తుత కార్యవర్గ సభ్యులు సునీల్ సూరపరాజు, పవన్ నర్రా, కమలాకర్ దేవరకొండ పాల్గొన్నారు.

అనంతరం ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ప్రస్తుత అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి తరపున దయాకర్ మాడనేటి ముఖ్య అతిథికి సన్మాన పత్ర జ్ఞాపికను చదివి వినిపించి సన్మానించారు. వందన సమర్పణ గావించిన దయాకర్ మాడ సంస్థ పూర్వాధ్యక్షులకు, సంస్థ ఔన్నత్యానికి ఆర్థికంగా తోడ్పడుతున్న దాతలకు, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రవాసుల భద్రత... ప్రభుత్వ భరోసా

AP Non Resident Telugu Society

## ప్రవాసాంధ్రుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవాసాంధ్రుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని సమగ్ర చర్యలు చేపడుతోంది. మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమన్వయంతో... ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీఎస్) అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ వేమూరి ప్రత్యేక చొరవతో ప్రవాస భద్రతకు కట్టుదిట్టమైన వ్యవస్థ అమలవుతోంది.**

విదేశాల్లో ఉద్యోగం, ఉపాధి కోసం వెళ్తున్న ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన, భద్రమైన మార్గాన్ని మాత్రమే అనుసరించాలి. సురక్షిత వలస ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు. అది ప్రభుత్వ పరిపాలనా బాధ్యత కూడా. సరైన సమాచారం లేకుండా, అధికారిక ధ్రువీకరణ లేకుండా తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. విదేశాలకు వెళ్లే ముందు తప్పక పాటించాల్సిన అంశాలివీ...

- **పత్రాల భద్రత, కుటుంబ సమాచారం**
  డాక్యుమెంట్ల కాపీలను మీ కుటుంబ సభ్యులకు ఇవ్వండి.. పాస్‌పోర్ట్, వీసా, ఉద్యోగ ఒప్పందం, ట్రావెల్ టికెట్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్లు, డిజిటల్ కాపీలను మీరు లేదా మీ కుటుంబ సభ్యులు యాక్సెస్ చేసుకునేలా Google Drive / Emailలో సేవ్ చేయండి. మీ కుటుంబానికి డిజిటల్ కాపీలను పూర్తి సమాచారం ముఖ్యంగా పాస్‌పోర్ట్ కాపీలు, వీసా కాపీ ఇచ్చి వెళ్లండి. చట్టబద్ధ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారానే వెళ్లాలి. పాస్‌పోర్ట్, వీసా అసలైనవో కాదో ధ్రువీకరించాలి. ఉద్యోగ ఒప్పందం పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలి. జీతం, పని గంటలు స్పష్టంగా తెలుసుకోవాలి. ఇన్సూరెన్స్, మెడికల్ సదుపాయాలు చెక్ చేయాలి.
- **ప్రభుత్వ నమోదు - అనుసంధానం:** విదేశీ ప్రయాణానికి ముందు APNRTSలో రిజిస్టర్ అవడం ద్వారా భద్రత, సూచనలు, సలహాలు, పొందడం మరువకండి. మీరు ఇతర దేశం వెళ్లిన తర్వాత ఫోనులో India Embassy మరియు APNRTS నెంబర్లు సేవ్ చేసుకోండి. ఎమర్జెన్సీ సమయంలో అత్యవసర సహాయం అందుతుంది. సమస్య వచ్చిన వెంటనే అధికారిక మార్గం APNRTS ద్వారా సమాచారం ఇవ్వాలి. స్థానిక ఎమర్జెన్సీ నెంబర్లు (పోలీసు, అంబులెన్సు, ఫైర్) తెలుసుకోవాలి. సురక్షిత వలస–ప్రభుత్వ భరోసా. రిజిస్ట్రేషన్‌తో రక్షణ... ఫాలో–అప్‌తో పరిష్కారం.
- **కమ్యూనిటీ అనుసంధానం:** విదేశాల్లో మీ కమ్యూనిటీ ఆర్గనైజేషన్స్‌తో కాంటాక్ట్‌లో ఉండడం, సహాయానికి ఉపయోగపడుతుంది. విశ్వసనీయ వ్యక్తులతో సంబంధం కొనసాగించాలి. కొత్త ప్రాంతానికి మారినప్పుడు కుటుంబానికి సమాచారం ఇవ్వాలి.
- **మోసాల నివారణ:** మోసపూరిత ఏజెంట్లకు బలికావద్దు. ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారా మాత్రమే వలస మార్గదర్శకాలు అనుసరించాలి. దళారులు చెప్పే "అత్యధిక జీతం–తక్కువ పని" వలలో పడకండి. మీ అర్హతలకు సరిపోయే దేశాన్ని, ఉద్యోగాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. చిన్న తప్పిదాలే పెద్ద శిక్షలకు దారితీస్తాయి. నమ్మిన వ్యక్తులు కాకుండా, కొత్తగా పరిచయమైన వాళ్లకి వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దు. ముందస్తుగా భారీ మొత్తాలు చెల్లించరాదు. మౌఖిక హామీలను నమ్మరాదు. పాస్‌పోర్ట్ అసలు పత్రాన్ని ఎవరికీ ఇవ్వకూడదు.




- **ఉద్యోగం నిజమైనదేనా?** రిక్రూటింగ్ ఏజెంట్ ప్రభుత్వ గుర్తింపు పొందిందా చూసుకోవాలి. ఆ సంస్థకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేయాలి. ఉద్యోగ లేఖ, జీతం, వసతి, పని గంటలు... అన్నీ రాతపూర్వకంగా ఉండాలి.
- **రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన విధానం:** అక్రమ వలసకు తావులేదు. మోసపూరిత రిక్రూట్మెంట్‌కు సహనం లేదు. ప్రతి ప్రవాసాంధ్రుడికీ ప్రభుత్వ రక్షణ ఉంటుంది.
- **డిజిటల్ భద్రత:** అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకండి. వ్యక్తిగత డేటా ఎవరికీ ఇవ్వకండి.
- **ప్రీ-డిపార్చర్ ట్రైనింగ్:** పని స్వరూపం, సేఫ్టీ రూల్స్, ఒప్పంద నిబంధనలు తెలుసుకోవాలి. స్కిల్ సర్టిఫికెట్లు నిజమైనవే కావాలి.
- **సోషల్ మీడియా:** విదేశీ చట్టాలను ఉల్లంఘించే పోస్టులు చేయకూడదు.కంపెనీ గోప్య సమాచారం పంచకూడదు.
- **ఆర్థిక భద్రత:** విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే ముందు, వెళ్లిన తర్వాత ఆర్థిక భద్రతను నిర్ధారించుకోవడం అత్యంత ముఖ్యమైన అంశం. సరైన ఆర్థిక ప్రణాళిక లేకపోతే కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.
  విదేశాల్లో ఉన్నప్పుడు జీతం సమయానికి వస్తోందో లేదో పర్యవేక్షించాలి. అధికారిక బ్యాంకింగ్ మార్గం ద్వారానే డబ్బు పంపాలి (హవాలా వంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండాలి). ఖర్చులు & పొదుపు కోసం నెలవారీ ప్రణాళిక రూపొందించాలి. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేకంగా ఎమర్జెన్సీ ఫండ్ ఉంచుకోవాలి. కుటుంబ ఆర్థిక రక్షణ. కుటుంబ సభ్యులకు బ్యాంక్ వివరాలు తెలియ జేయాలి. అవసరమైతే నామినీ నమోదు చేయాలి. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవడం మంచిది. పిల్లల విద్య, కుటుంబ అవసరాల కోసం దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.



నాగేంద్రబాబు అక్కిలి
డైరెక్టర్: ఆపరేషన్స్, సర్వీసెస్
ఏపీఎన్ఆర్‌టీఎస్





ఆరెస్సెస్ పరువు నష్టం కేసులో

## కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

మహారాష్ట్రలో నమోదైన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారంనాడు బివాండీ కోర్టుకు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేష్ కుంటే వేసిన పరువు నష్టం కేసులో కొత్త పూచీకత్తు సమర్పించేందుకు రాహుల్ కోర్టుకు వచ్చారు. రాహుల్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సక్పాల్ పూచీకత్తు ఇచ్చారు. ఇంతకుముందు గ్యారెంటర్‌గా ఉన్న కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ చకుర్కర్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. దీంతో కొత్త పూచీకత్తును కోర్టుకు సమర్పించేందుకు రాహుల్ హాజరయ్యారు. లీగల్ ప్రొసీడింగ్స్‌లో భాగంగా తాజా బెయిల్ బాండుపై రాహుల్ సంతకం చేశారు. ఈ కేసులో కొత్త గ్యారెంటర్‌గా సక్పాల్ కూడా హాజరయ్యారు. రాహుల్ తరఫున న్యాయవాది నారాయణ అయ్యర్ మాట్లాడుతూ, బెయిల్ ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో జరగనున్న విచారణలకు రాహుల్ వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి శాశ్వత మినహాయింపు మంజూరైందని, సరైన సమయంలో డిఫెన్స్ సాక్ష్యాలను కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ హత్య వెనుక ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌పై రాజేష్ కుంటే పరువు నష్టం కేసు వేశారు.

## ఏఐ సమ్మిట్‌లో భారతీయ ఇతిహాసాల సాక్షాత్కారం

**ఆకట్టుకున్న కృష్ణార్జునుల డిజిటల్ రూపాలు**



ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమిట్‌లో కృష్ణార్జునుల హైటెక్ డిజిటల్ రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రిలయన్స్‌కు చెందిన జియో ఇంటెలిజెన్స్ విభాగం అత్యాధునిక హోలోగ్రామ్ టెక్నాలజీ, కృత్రిమ మేధను ఉపయోగించి భారతీయ ఇతిహాసాలకు సంబంధించిన ఈ చిత్రాలను రూపొందించింది. 'మహాభారత్ ఏక్ ధర్మ్ యుద్ధ' సిరీస్‌లోని పలు పాత్రల డిజిటల్ రూపాలను ఈ సదస్సులోని తమ స్టాల్‌లో ప్రదర్శించింది. కృష్ణుడు, అర్జునుడు, ఇతరుల రూపాలతో సందర్శకులు మాట్లాడేలా ఏర్పాట్లు చేసింది. సందర్శకులు అడిగిన పలు ప్రశ్నలకు కృష్ణుడు, అర్జునుడి డిజిటల్ రూపాలు సమాధానం ఇస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, మన ఇతిహాసాలపై యువతకు ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో ఈ ఏఐ ప్రాజెక్టును రూపొందించినట్లు జియో ఇంటెలిజెన్స్ స్టాల్ నిర్వాహకులు పేర్కొన్నారు. 'మహాభారత్ ఏక్ ధర్మ్ యుద్ధ' సిరీస్ జియో హాట్‌స్టార్లో అందుబాటులో ఉందన్నారు.

భద్రతా బలగాలు అప్రమత్తం...

# ఉగ్రకుట్ర భగ్నం!



ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మత ప్రాధాన్యం కలిగిన ప్రాంతాల్లో ఉగ్రమూకలు దాడులకు ప్లాన్ చేస్తున్నట్టు నిఘా వర్గాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. పాక్ ప్రేరేపిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా(ఎల్ఈటీ) దాడులకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐఈడీ బాంబులతో దాడులకు తెగబడే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలు జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కుట్రను భగ్నం చేశాయి. గందేర్‌బాల్ జిల్లాలో రోడ్డు పక్కన ఓ బ్యాగులో మందుపాతర(ఐఈడీ)ను భారత సైన్యం గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ సాయంతో పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసినట్లు అధికారులు తెలిపారు. సఫాపోరా ప్రాంతంలోని కోహెస్తాన్ కాలనీకి సమీపంలోని గులాబ్ షేక్ మొహల్లా వద్ద రోడ్డుపక్కన ఐఈడీ ఉన్న బ్యాగును అధికారులు గుర్తించారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. అలానే మరికొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు ఏమైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. ఉగ్ర ముప్పు పొంచిఉందని నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీస్ బృందాలు, భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## ఆ మంత్రిపై కేసు నమోదు చేయండి

**ఏసీబీకి తమిళనాడు కోర్టు ఆదేశం**




పురపాలక మంత్రిత్వ శాఖలో లంచం తీసుకుని ఉద్యోగ నియామకాలు జరిగాయనే ఆరోపణలు,టెండర్లలో అక్రమాలకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం (ఈడీ) అందించిన ఆధారాల ప్రకారం నగరపాలక శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ తదితరులపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని ఏసీబీకి మద్రాసు హైకోర్టు ఆదేశించింది. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉద్యోగ నియామకాలకు ముడుపులు స్వీకరించిన వ్యవహారం, టెండర్ల కేటాయింపులలో చోటుచేసుకున్న అవినీతిఅక్రమాలకు సంబంధించి మంత్రి నెహ్రూ, ఇతరులపై కేసు నమోదుచేసి విచారణ జరపాలని ఇదివరకే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీపీకి లేఖ పంపింది.

ఈడీ పంపిన ఆధారాల ప్రకారం కేసు నమోదు చేసి మంత్రి నెహ్రూపై విచారణ జరిపేలా ఉత్తర్వులివ్వాలని కోరుతూ అన్నాడీఎంకే ఎంపీ ఇన్బదురై, ఆదినారాయణన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం శ్రీవాత్సవ, న్యాయమూర్తి జస్టిస్ జి.అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. అదే సమయంలో మరో కేసులో సేకరించిన ఆధారాలను డీజీపీకి పంపామని, వాటి ఆధారంగా మంత్రిపై కేసు నమోదు చేసేలా ఉత్తర్వులివ్వాలని ఈడీ మరో పిటిషన్ వేసింది. ఈడీ పంపిన లేఖ ప్రభుత్వ పరిశీలనకు పంపి, ఆ తదుపరి ఏసీబీ విచారణకు ఉత్తర్వులు జారీ అయినట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ధర్మాసనం ఈ పిటిషన్‌పై అందరి వాదప్రతివాదనలను పరిశీలించిన అనంతరం ఈడీ సమర్పించిన ఆధారాల్లో పురపాలక మంత్రిత్వ శాఖలో అవినీతి జరిగినట్లు సాక్ష్యాధారాలుండడం వలన కేసు నమోదు చేయాలని ఏసీబీ అధికారులను ఆదేశించారు. ఈడీ సమర్పించిన ఆధారాలను బట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ధర్మాసనం, ఆదినారాయణన్ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



## బలపడుతున్న భారత్, బ్రెజిల్ బంధాలు

**ద్వైపాక్షిక చర్చల్లో వెల్లడించిన అధినేతలు మోదీ, సిల్వా**

భారత్ పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వాతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. కీలక ఖనిజాలు, భద్రతా అంశాలపై దృష్టి పెట్టిన ఇరువురు నేతలు, బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. వచ్చే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 20 బిలియన్ డాలర్లకు మించి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. లాటిన్ అమెరికాలో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా బ్రెజిల్ ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లూలా స్ఫూర్తిదాయక నాయకత్వం,దార్శనికతతో ఇరుదేశాలు ప్రయోజనం పొందుతున్నాయని, ఇది విన్..విన్ భాగస్వామ్యమని అభివర్ణించారు.ఈ రెండు దేశాలు కలిసి పనిచేస్తే..వర్ధమానప్రపంచం మరింత బలపడుతుందన్నారు. ఉగ్రవాదం, దానికి మద్దతిచ్చేవారు మానవాళికి శత్రువులని ఈ రెండు దేశాలు అంగీకరిస్తున్నాయని చెప్పారు. గతేడాది జూలైలో ప్రధాని మోదీ బ్రెజిల్లో పర్యటించడం ఇరుదేశ సంబంధాల్లో ఓ మైలురాయి అని సిల్వా పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రంగాల్లో ద్వైపాక్షిక సహకార అజెండాను పునర్నిర్మించుకున్నామని, తాజాగా ఇరుదేశాల భాగస్వామ్యానికి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకున్నామని అన్నారు. ఐటీ, ఏఐ, బయోటెక్నాలజీ, అంతరిక్ష ప్రయోగాలు వంటి అత్యాధునిక రంగాల్లో భారత్ ఎంతో పురోగతి సాధిస్తోందని, ఇవి బ్రెజిల్‌కు ఎన్నో అవకాశాలు కల్పిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మనుషులు కాదు.. మానవ మృగాలు!

**లైంగిక వేధింపుల కేసులో దంపతులకు మరణశిక్ష**

అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడుతుంటారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటిపారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010-2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా



ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది.

ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఎక్కడా తగ్గని ట్రంప్

**పది శాతం సుంకాలు విధిస్తూ ఉత్తర్వులపై సంతకం**

**మరింతగా వసూలు చేస్తానంటూ ట్రూత్‌లో బెదిరింపులు**



ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవని అగ్రరాజ్య సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. ప్రపంచ దేశాలపై మళ్లీ 10శాతం టారిఫ్‌లు విధించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై తాజాగా సంతకం చేశారు. ఈ సుంకాలు దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఈమేరకు తన ట్రూత్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. ఈ టారిఫ్‌లు ఫిబ్రవరి 24నుంచి అమల్లోకి వస్తాయని వైట్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ సుంకాలు 150 రోజులపాటు అమల్లో ఉంటాయని పేర్కొంది.

### మరింత ఎక్కువ వసూలు చేస్తా..

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులపై ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. "అత్యంత ఆమోదయోగ్యమైన పద్ధతిలో మేం విధించిన టారిఫ్‌లను సుప్రీంకోర్టులో కొందరు వ్యతిరేకించారు. దీనికి వారు సిగ్గుపడాలి. ఇది చాలా హాస్యాస్పదమైన తీర్పు. అయితే, టారిఫ్‌లకు సంబంధించిన సర్దుబాటు ప్రక్రియ ప్రారంభమైంది. మేం గతంలో తీసుకున్న దానికంటే మరింత ఎక్కువ వసూలు చేసేందుకు సాధ్యమైన చర్యలన్నీ తీసుకుంటాం" అని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు.

### చట్టవిరుద్ధమైన తీర్పు: జేడీ వాన్స్

సుప్రీం తీర్పుపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. "దేశ దిగుమతులను నియంత్రించే సామర్థ్యాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడికి కట్టబెట్టినప్పటికీ.. సుప్రీం తీర్పుతో అది జరగకుండా పోతోంది. ఇది చట్టవిరుద్ధమైన తీర్పు. దీనివల్ల అమెరికా పరిశ్రమలు, సరఫరా గొలుసును అధ్యక్షుడు పరిరక్షించే అవకాశం కష్టతరంగా మారనుంది. అమెరికా కార్మికుల భద్రత, వాణిజ్య ప్రాధాన్యాలను ముందుకుతీసుకెళ్లడం కోసం అధ్యక్షుడికి విస్తృత అధికారాలున్నాయి" అని వాన్స్ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

### బ్రేకులేసింది భారత సంతతి లాయరే..

ట్రంప్ దూకుడుకు బ్రేకులేస్తూ సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కీలక పాత్ర పోషించింది భారత సంతతి లాయర్ నీల్ కత్యాల్. టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమొక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది ఈయనే. 1977నాటి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టాన్ని (ఐఈఈపీఏ) ఉపయోగించడానికి వ్యతిరేకంగా నీల్ కత్యాల్ సుప్రీంకోర్టులో వాదించారు. ప్రతి వాణిజ్య భాగస్వామిపైనా సుంకాలు విధింపు అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమనీ పేర్కొన్నారు. సుప్రీంతీర్పు అనంతరం నీల్ మాట్లాడుతూ.. "ఈ రోజు అమెరికా సుప్రీంకోర్టు చట్టపరమైన పాలన, అమెరికన్ ప్రజల భద్రత కోసం నిలబడింది. అధ్యక్షులు శక్తిమంతులే కానీ రాజ్యాంగం మరింత శక్తిమంతమైనదని న్యాయస్థానం నిరూపించింది. ప్రాథమిక విలువలను కాపాడింది. ఈ తీర్పు ఓ మైలురాయిగా నిలవనుంది" అని ఆనందం వ్యక్తం చేశారు. నీల్ కత్యాల్ షికాగోవాసి. తల్లిదండ్రులు భారత్‌నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. కెరీర్ తొలినాళ్లలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్టీఫెన్ బ్రేయర్ వద్ద క్లర్క్‌గా పనిచేశారు. 2010లో నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గానూ వ్యవహరించారు. ఈయన అమెరికా న్యాయవిభాగంనుంచి అత్యున్నత పౌర పురస్కారాన్నీ అందుకున్నారు.





**ఆండ్రూ నివాసంలో**

# మరిన్ని సోదాలు

అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగంపై అరెస్టయిన బ్రిటన్ రాజ కుటుంబికుడు ఆండ్రూ మౌంట్ బాటెన్ విండ్సర్ ఇంట్లో పోలీసులు సోదాలు కొనసాగిస్తున్నారు. ఆండ్రూను తన 66వ జన్మదినంనాడు (గురువారం) అరెస్టుచేసిన థేమ్స్ వ్యాలీ పోలీసులు 11 గంటలపాటు ప్రశ్నించిన అనంతరం విడుదల చేశారు. ఆయన ప్రస్తుతం నివాసముంటున్న నార్‌ఫోక్‌లోని వుడ్ ఫాం హోంలో సోదాలు పూర్తి చేశామని, అయితే గతంలో నివాసమున్న బెర్క్ షైర్ రాయల్ లాడ్జిలో ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. లైంగిక నేరగాడు ఎప్ స్టీన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన ఆండ్రూ 2001నుంచి 2011 వరకూ బ్రిటన్ వాణిజ్య రాయబారిగా పనిచేసిన కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు అభియోగం ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఆయనపై మరిన్ని ఆరోపణలు బయటకు వస్తున్నాయి. 6–8 ఏళ్ల వయసున్న ఓ బాలికకు లైంగిక నేరగాడు ఎప్ స్టీన్ బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో విద్యుత్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని బ్రిటన్ మీడియాలో తాజాగా కథనాలు వెలువడ్డాయి.



# ఖమేనీ, ఆయన కొడుకును చంపేస్తారా?

**ట్రంప్ మస్తిష్కంలోవున్న ఆప్షన్ ఏమై ఉంటుంది...**

అమెరికా– ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా చల్లారడం లేదు. ఇరాన్‌పై అమెరికాదాడులకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అవసరమైతే ఇరాన్ అధినేత అలీ ఖమేనీతోపాటు అతడి కొడుకు మొజతాబా ఖమేనీని కూడా చంపాలని అమెరికా ఆలోచిస్తున్నట్టు అమెరికా మీడియా సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది. ఏ దేశమైనా మరో దేశంపై దాడి చేసేటప్పుడు అనేక ఆప్షన్స్ ఉంచుకుంటుంది. రకరకాల ప్లాన్స్ రచిస్తుంది. ఏ పరిస్థితి ఎదురైతే ఎలా స్పందించాలి.. ఎలా వ్యవహరించాలి అనే అంశంలో చాలా ఆప్షన్స్ పెట్టుకుని యుద్ధానికి దిగుతుంది. దీనిలో ఒకటి ఇరాన్ అధినేతను అంతమొందించడం. ఇరాన్‌పై దాడులకు సంబంధించి సన్నాహాల్లో భాగంగా అమెరికా రక్షణ శాఖ.. అధ్యక్షుడు ట్రంప్ ముందు అనేక ఆప్షన్లు ఉంచింది. దీనిలో భాగంగా అవసరమైతే ఇరాన్ అధినేత ఖమేనీని, అతడి కొడుకు మొజతాబాను కూడా చంపే అంశం కూడా ఉంది. కానీ, దీనిపై ట్రంప్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అమెరికా రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. బహుశా ట్రంప్ అలా ఆదేశిస్తారని కూడా తాను అనుకోవడం లేదని ఒక అధికారి అన్నారు. ఈ విషయంలో అధ్యక్షుడు ట్రంప్ ఏ నిర్ణయం తీసుకుంటారో ఎవరికీ తెలియదని అన్నాడు. ఒకవేళ ఖమేనీ, అతడు కొడుకును చంపాలి అనుకుంటే అందుకు తగిన ప్లాన్ గురించి కూడా ఇప్పటికే ట్రంప్‌తో అధికారులు చర్చించినట్టు మరో అధికారి వెల్లడించారు. ఖమేనీ అంతమైతే.. ఆయన కొడుకు ఇరాన్ అధినేతగా బాధ్యతలు స్వీకరించే అవకాశముంది. అందుకే ఖమేనీతోపాటు కొడుకునూ అంతమొందించాలని అమెరికా భావిస్తోంది. ప్రస్తుతం అమెరికా.. ఇరాన్‌పై దాడి సన్నాహాల్లో ఉంది. దాడి తర్వాత అప్పటి పరిణామాలను బట్టి ఖమేనీ విషయంలో ట్రంప్ నిర్ణయం తీసుకుంటారు. ఏం జరుగుతుందనేది ట్రంప్‌నకు మాత్రమే తెలుసనేది అమెరికా అధికారుల మాట.

# సుంకాల డబ్బులివ్వండి..!

**రిఫండ్స్‌కు అమెరికన్ కస్టమర్ల డిమాండ్**

విచ్చలవిడి సుంకాలకు చెక్ పెడుతూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల కారణంగా అధిక ధరలు చెల్లిస్తూ వచ్చిన అమెరికన్ కస్టమర్లు.. తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతోపాటు కార్పొరేట్ కంపెనీలూ ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు.

### రీఫండ్స్ కోసం పోటెత్తుతున్న డిమాండ్స్

తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతిదారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటినుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్‌వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌లనుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి.

సామాన్యులకు రీఫండ్ దక్కుతుందా?

సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్‌వర్గం చెబుతున్నా.. అంత ఆషామాషీ వ్యవహారం కాదని నిపుణులు అంటున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళ్తుందని, వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలు చెల్లించారని వివరిస్తున్నారు.






**చాట్‌జీపీటీతో**

# హంతకురాలి సంభాషణ

**- కెనడాలోని స్కూల్లో కాల్పుల కేసు**

కెనడాలోని స్కూల్లో కాల్పులు జరిపి పలువురు చిన్నారులను బలి తీసుకున్న యువతి జెస్సీ వాన్ రూట్‌సేలార్ (18) గురించి ఓపెన్ ఏఐ తాజాగా కీలక ప్రకటన చేసింది. జెస్సీ చాట్‌జీపీటీ అకౌంట్‌లో అనుమానాస్పద సంభాషణలు ఉన్నప్పటికీ ఆమెతో ముప్పు ఉండకపోవచ్చని భావించి పోలీసులకు సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. ఆమె చాట్‌జీపీటీ సంభాషణల్లో ప్రమాద సంకేతాలు లేవనే నిర్ధారణకు అప్పట్లో వచ్చినట్టు పేర్కొంది. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. బ్రిటీష్ కొలంబియా ప్రావిన్స్‌లోని టంబ్లర్ రిడ్జ్ ప్రాంతంలోని స్కూల్లో ఫిబ్రవరి 10న కాల్పుల ఘటన వెలుగు చూసింది. నిందితురాలు జెస్సీ తొలుత తన తల్లి, సోదరుడిని ఇంట్లోనే హత్య చేసి తుపాకీతో స్కూల్‌కు వచ్చింది. అనంతరం, అక్కడి విద్యార్థులపై కాల్పులకు తెగబడింది. ఘటనలో ఒక అధ్యాపకురాలు సహా 10–12 ఏళ్ల మధ్య వయస్సులు ఆర్గురు కన్నుమూశారు. నిందితురాలు జెస్సీ గతంలో అదే స్కూల్లో చదివినట్టు పోలీసులు గుర్తించారు. ఆమె మధ్యలోనే చదువు మానేసిందన్నారు. ఇక జెస్సీ అకౌంట్‌లో అనుమానాస్పద చాట్స్‌గురించి గతేడాదే తమ దృష్టికి వచ్చిందని చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ పేర్కొంది. ఒకానొక దశలో కెనడా పోలీసులను అలర్ట్ చేద్దామని కూడా తాము భావించినట్టు పేర్కొంది. కాల్పులు ఘటన తెలియగానే సంస్థ సిబ్బంది పోలీసులను సంప్రదించారని తెలిపింది. ఘటనలో బాధితులకు సంఘీభావం చెబుతున్నామని పేర్కొంది. ఇక ఈ ఘటనకు సంబంధించి డిజిటల్ ఆధారాలు సహా అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

స్పోర్ట్స్ చైతన్యరథం

# సఫారీలతో సమరానికి ముందు సూర్య మాస్టర్ ప్లాన్..

## అభిషేక్ మళ్లీ పుంజుకుంటాడా?




టీ20 వరల్డ్ కప్-2026లో అసలైన వేట మొదలైంది. లీగ్ దశలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయకేతనం ఎగురవేసిన టీమిండియా... ఇప్పుడు సూపర్-8 రౌండ్‌లో సత్తా చాటడానికి సిద్ధమైంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గత ప్రపంచ కప్ రన్నరప్ సౌతాఫ్రికాతో భారత్ తన మొదటి సూపర్-8 మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి దృష్టి, అందరి చర్చా ఒక్కరి గురించే.. అతడే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. లీగ్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయి నిరాశపరిచిన అభిషేక్ ఫామ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

అభిషేక్ శర్మ వరుసగా విఫలమవుతుండటంతో అభిమానులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా కూల్‌గా ఉన్నాడు. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అభిషేక్ ఫామ్ గురించి ఆందోళనపడుతున్న వారిని చూస్తే నాకు జాలేస్తోంది. నాకు అభిషేక్ గురించి భయం లేదు... కానీ అతడిని ఎదుర్కోబోయే ప్రత్యర్థి జట్ల గురించి మాత్రం చాలా టెన్షన్‌గా ఉంది. గత ఏడాది కాలంగా అభిషేక్ జట్టు కోసం ఎంతో చేశాడు. ఇప్పుడు అతనిపై నమ్మకం ఉంచి ఆ బాకీ తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది" అని సూర్య గంభీరంగా సమాధానమిచ్చాడు.

లీగ్ దశలో పసికూనలపై గెలిచినంత సులభంగా సూపర్-8 ఉండదు. ఇక్కడ సౌతాఫ్రికా వంటి బలమైన జట్టుతో తలపడాల్సి ఉంది. ఒకవేళ సౌతాఫ్రికాతో జరిగే కీలక మ్యాచ్‌లో కూడా అభిషేక్ త్వరగా అవుట్ అయితే మాత్రం టీమిండియా చిక్కుల్లో పడటం ఖాయం. మీడియా ముందు కెప్టెన్ ఎంత ధైర్యంగా మాట్లాడినా, తెర వెనుక మాత్రం ఒత్తిడి ఉందనేది వాస్తవం. అభిషేక్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? లేక సూర్య నమ్మకాన్ని వమ్ము చేస్తాడా? అనేది ఆదివారం తేలిపోనుంది.

# అంధుల క్రికెట్‌కు అండగా...

# బీసీసీఐ కీలక నిర్ణయం




ముంబయి: టీమ్ ఇండియా ప్లేయర్లు ఇటీవలి కాలంలో అంధుల క్రికెట్లోనూ అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఇటు పురుషుల జట్టుతో పాటు మహిళా జట్టు వరల్డ్ కప్‌లు గెలిచి సత్తా చాటారు. అయితే వారికి అందే అరకొర సాయంతోనే ఇన్నాళ్లూ నెట్టుకొచ్చారు. ఏదైనా టోర్నీలో విజేతగా నిలిస్తేనే ఆ ప్లేయర్లకు నగదు అందుతోంది. దీంతో కొందరు ఉద్యోగాలు చేసుకుంటూనే మ్యాచ్‌లకు సిద్ధం కావాల్సిన పరిస్థితి ఉంది. భారత అంధుల క్రికెట్ ఇకపై ఆ కష్టాల నుంచి బయటపడబోతోంది. దానికి కారణం ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డు అయిన బీసీసీఐ తీసుకున్న కీలక నిర్ణయం. మెరుగైన అవకాశాలు కల్పించడం, క్రికెట్ వృద్ధి కోసం సాయం చేసేందుకు ముందుకొచ్చింది. ఐసీసీ ప్రస్తుత చైర్మన్ జైషా బీసీసీఐ సెక్రటరీగా ఉన్నప్పుడే ఈ విధానానికి శ్రీకారం చుట్టారు.

### బీసీసీఐ సాయం ఇలా..

విదేశాల్లో రెండు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొనేందుకు అవసరమైన ప్రయాణ సదుపాయం కల్పిస్తారు.

స్వదేశం వేదికగా జరిగే ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పాల్గొనే భారత్, పర్యాటక ప్లేయర్లకు వసతి సదుపాయం కల్పిస్తారు.

బీసీసీఐకి సంబంధించిన వేదికలను వాడుకునేందుకు అవకాశం. దేశవాళీ, అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే సదుపాయం. ఆటకు సంబంధించి అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన పరిస్థితులను కల్పించడం.

### అద్భుతాలు సాధిస్తున్నారు: బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్

దృష్టి లోపం ఉన్నప్పటికీ క్రికెట్లో తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పారు. వారి విజయాలు భారత క్రికెట్‌కు ఎంతో గర్వకారణం. అసోసియేషన్‌ను బలోపేతం చేయడం వల్ల అథ్లెట్లకు మెరుగైన అవకాశాలు దక్కుతాయి. అత్యుత్తమ మౌలిక సదుపాయాలను కల్పించడం, ప్లేయర్లకు గుర్తింపును అందించడమే బీసీసీఐ లక్ష్యం. ఈ మద్దతు చాలా మంది క్రికెట్‌ను కెరీర్ తీసుకోవడానికి స్ఫూర్తి ఇస్తుందని ఆశిస్తున్నాం.

### మా సహకారం కొనసాగిస్తాం: బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా

అంధుల క్రికెట్ విస్తరణ కోసం మా సహకారం ఎల్లవేళలా ఉంటుంది. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా బలోపేతానికి కోసం కృషి చేస్తాం. సదుపాయాలు, అవసరమైన చేయూత అందిస్తాం. దీనివల్ల దేశ, విదేశాల్లో మన క్రికెటర్లు ఆత్మవిశ్వాసంతో ఆడేందుకు ఆస్కారం కలుగుతుంది.



# శిఖర్ ధావన్ కొత్త ఇన్నింగ్స్

## 40 ఏళ్ల వయసులో మళ్లీ పెళ్లి

టీమిండియా మాజీ స్టార్ ఓపెనర్, గబ్బర్‌సింగ్ శిఖర్ ధావన్ తన జీవితంలో కొత్త ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితం విషయ వార్తల్లో నిలుస్తున్న ఆయన 40 ఏళ్ల వయసులో రెండో పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. తన చిరకాల ప్రియురాలు, ఐర్లాండ్ సుందరి సోఫీ షైన్‌తో శిఖర్ ధావన్ శనివారం వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. వీరిద్దరూ రెండేళ్లుగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. శిఖర్ ధావన్ తన రెండో వివాహం గురించి అధికారికంగా ప్రకటించడంతో సోషల్ మీడియాలో అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

### తొమ్మిదేళ్ల బంధం.. మూడేళ్ల విడాకుల తర్వాత

శిఖర్ ధావన్ మొదటి వివాహం 2012లో బాక్సర్ ఆయేషా ముఖర్జీతో జరిగిన సంగతి తెలిసిందే. దాదాపు తొమ్మిదేళ్ల పాటు కలిసి ఉన్న ఈ జంట 2021లో విడిపోవాలని నిర్ణయించుకుంది. తర్వాత రెండేళ్లకు అంటే 2023లో వీరికి అధికారికంగా కోర్టు విడాకులు మంజూరు చేసింది. అప్పటి నుంచి శిఖర్ ధావన్ ఒంటరిగానే ఉంటున్నారు. తన కుమారుడు జోరావర్‌కు దూరంగా ఉంటున్న శిఖర్ ధావన్ తన బాధను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ అభిమానుల సానుభూతి పొందారు. అయితే, ఇప్పుడు సోఫీ షైన్‌తో వివాహం జరగడంతో ఆయన జీవితంలో మళ్లీ సంతోషం వెల్లివిరుస్తోంది.

### ఎవరీ సోఫీ షైన్?

శిఖర్ ధావన్ రెండో భార్య సోఫీ షైన్ గురించి నెటిజన్లు ఆసక్తిగా గాలిస్తున్నారు. సోఫీ వృత్తిరీత్యా ఒక ప్రొడక్ట్ కన్సల్టెంట్. ఆమె ఐర్లాండ్‌లోని లైమరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత కాజిల్ రాయ్ కాలేజీ నుంచి మార్కెటింగ్ అండ్ మేనేజ్మెంట్‌లో పట్టా పొందారు. కెరీర్‌పరంగా చాలా సక్సెస్‌ఫుల్ పర్సన్. ఆమె అబుదాబిలోని నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో సెకండ్ వైస్ ప్రెసిడెంట్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

# బీసీసీఐకి ఏదీ అనుకూలంగా లేదు

## గ్రూపింగ్ అంశంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆగ్రహం

టీ20 ప్రపంచ కప్ 2026లో లీగ్ దశ ముగిసిన విషయం తెలిసిందే. ఎనిమిది జట్లు సూపర్-8కి అర్హత సాధించాయి. వీటిని నాలుగు జట్ల చొప్పున రెండు గ్రూప్‌లుగా ఐసీసీ విభజించింది. గ్రూప్ 1లో భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉన్నాయి. గ్రూప్ 2లో న్యూజిలాండ్, పాకిస్థాన్, ఇంగ్లండ్, శ్రీలంక ఉన్నాయి. అయితే ఈ గ్రూపింగ్ విషయంలో సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. టీమిండియాకు అనుకూలంగా బీసీసీఐ గ్రూపింగ్ విషయంలో మార్పులు చేసిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు.



'ఈ ప్రపంచ కప్ టోర్నీకి భారత్-శ్రీలంక ఆతిథ్యమిస్తున్నాయి. కాబట్టి టీమిండియా తన మ్యాచులన్నీ భారత్‌లోనే ఆడాల్సి ఉంది. శ్రీలంక, పాకిస్థాన్ తమ మ్యాచులు శ్రీలంకలోనే ఆడాల్సి ఉంది. భారత్, పాక్ ఒకే గ్రూప్‌లో ఉండకూడదు అనుకున్నప్పుడు.. టీమిండియా మరో గ్రూప్‌లోనే కదా ఉండేది. అలా లేకపోతే టోర్నీ ఎలా ముందుకు సాగుతుంది? చాలామంది ఈ గ్రూపింగ్ బీసీసీఐకి అనుకూలంగా ఉందంటున్నారు. నిజానికి దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ లాంటి బలమైన జట్లు తమ గ్రూపులో ఉండాలని ఎవరైనా కోరుకుంటారా? ఆస్ట్రేలియా ఓడిపోయి జింబాబ్వే సూపర్ 8కి వస్తుందని ఎవరైనా ఊహించారా? అందుకే దీన్ని బలహీనమైన గ్రూప్‌గా చూడకండి. మాట్లాడే ముందు కాస్త పరిశోధన చేయండి. నోటికొచ్చినట్లు మాట్లాడకండి.

గ్రూప్ స్టేజిలో టేబుల్ టాప్‌లో ఉండటం వల్ల జట్లకు ప్రయోజనం లేకుండా ప్రస్తుతం గ్రూపింగ్ చేశారని పలువురు విమర్శిస్తున్నారు. అయితే ఇలాంటి గ్రూపింగ్ జరగడం ఇదేమీ మొదటిసారి కాదు. 2007, 2009, 2010, 2012లోనూ ఇలానే గ్రూపింగ్ చేశారు. అప్పుడు కూడా టేబుల్ టాపర్లు ఒకే గ్రూప్‌లో ఉన్నారు' అని ఆకాశ్ చోప్రా ఆగ్రహం వ్యక్తం చేశాడు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 22 ఫిబ్రవరి 2026 X

# తెలుగులో 7సార్లు రూ.200 కోట్లు అందుకున్న ఏకైక హీరో

తెలుగు సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ప్రతి సినిమాతో అద్భుతాలు సృష్టించడం అందరికీ సాధ్యం కాదు. కానీ తన స్టార్ పవర్ ఏంటో నిరూపించడంలో రెబల్ స్టార్, పాన్ ఇండియా డార్లింగ్ ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. 'ది రాజా సాబ్' చిత్రంతో ఆయన మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా చూపించారు. సినిమాకు ఆశించిన స్థాయిలో టాక్ రాకపోయినా కేవలం ప్రభాస్ ఇమేజ్‌తోనే తొలిరోజే రూ.100 కోట్ల గ్రాస్ సాధించిందంటే అతని స్థాయి ఏమిటనేది అర్థం చేసుకోవచ్చు. సంక్రాంతి రేసులో ఇతర సినిమాల నుండి గట్టి పోటీ ఎదురైనప్పటికీ ప్రభాస్ ఇమేజ్‌తో రూ.200 కోట్ల గ్రాస్ మార్కును అందుకుంది. ఈ విజయంతో ప్రభాస్ కెరీర్‌లో ఏకంగా 7వ సారి రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రంగా ఈ సినిమా



నిలవడమే కాదు.. తొలి హీరోగా ప్రభాస్ రికార్డు నెలకొల్పారు. తెలుగు సినీచరిత్రలో మరే ఇతర అగ్ర హీరోకు సాధ్యం కాని ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఏకైక హీరోగా ప్రభాస్ సరికొత్త చరిత్ర సృష్టించారు.

ప్రభాస్ పాన్ ఇండియా ప్రస్థానం ప్రారంభమైనప్పటి నుంచి అతడి మార్కెట్ రేంజ్ ఆకాశాన్ని తాకింది. బాహుబలి రెండు సినిమాలు, సాహో, ఆదిపురుష్, సలార్, కల్కి వంటి భారీ చిత్రాలన్నీ రూ.200 కోట్లను సునాయాసంగా అందుకున్నాయి. దీంతో ప్రభాస్ గ్లోబల్ స్టార్‌గా మారిపోయారు. మధ్యలో 'రాధేశ్యామ్' ఒక్కటే రూ.200 కోట్లను అందుకోవడంలో మిస్ అయింది.

ప్రస్తుతం ప్రభాస్ లైనప్ చూస్తే బాక్సాఫీస్ వద్ద మరిన్ని సంచలనాలు నెలకొల్పడం ఖాయమనిపిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తున్న 'ఫౌజీ', సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', సలార్-2, కల్కి-2 వంటి క్రేజీ ప్రాజెక్టులు డార్లింగ్ చేతిలో ఉన్నాయి.

# ఎవరీ 'బైకర్'?



కిందటి నెల సంక్రాంతికి విడుదలైన మూవీ గ్రాండ్ సక్సెస్ కావడంతో ఫుల్ జోష్‌లో ఉన్నాడీ టాలీవుడ్ యంగ్ హీరో. అదే ఊపులో కొత్త సినిమాకు రెడీ అయ్యాడు. దీనికోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యాడు. బరువు సైతం తగ్గాడు. గుర్తు పట్టనంతగా మారిపోయాడు. ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందీ ఫిల్మ్. విడుదలకు సిద్ధమైంది. తాజాగా రిలీజ్ తేదీని ప్రకటించిందీ చిత్రం యూనిట్. టైటిల్‌కు తగ్గట్టే తనను తాను మలచుకున్నాడు. అతనే- శర్వానంద్. 'నారి నారి నడుమ మురారి' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. తన నెక్స్ట్ మూవీ 'బైకర్'కు సిద్ధం అయ్యాడు. నిజానికి గతేడాది డిసెంబర్ 6వ తేదీన విడుదల కావాల్సిన మూవీ ఇది. గ్రాఫిక్స్ కారణంగా వాయిదాపడింది. నిర్మాతలు విడుదల తేదీని నిరవధికంగా వాయిదా వేశారు. తాజాగా చిత్ర బృందం విడుదల తేదీని ప్రకటించింది. అభిలాష్‌రెడ్డి కంకారా దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మించిన బైకర్ ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఈ స్పోర్ట్స్-ఫ్యామిలీ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

టీజర్‌లో శర్వానంద్ కష్టం ఏమిటనేది స్పష్టంగా కనిపించింది. హై ఆక్టేన్ బైక్ రేసింగ్ స్టంట్స్ ఆకట్టుకున్నాయి. మాళవికా నాయర్‌తో ఆయన కెమిస్ట్రీ హైలైట్ అయింది. కొత్త పోస్టర్‌లో శర్వానంద్ స్టైలిష్ బైకర్ లుక్‌లో కనిపించాడు. రేసింగ్ సన్నివేశాలతో పాటు సినిమాలోని ఎమోషనల్ సీన్లపై మంచి అంచనాలు ఉన్నాయి. సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్ర పోషించడం ప్లస్ పాయింట్. వేసవిలో విడుదల కాబోతోండటంతో ప్రమోషన్లపై కాన్సన్ట్రేట్ చేసింది చిత్రం యూనిట్.

## కన్నీళ్లు పెట్టుకున్న వరలక్ష్మీ శరత్‌కుమార్!



కోలీవుడ్ మ్యాచో మ్యాన్, ఒకప్పటి క్రేజీ యాక్షన్ హీరో శరత్‌కుమార్ ముద్దుల కూతురు వరలక్ష్మి. ఆయన నట వారసురాలిగా 'పొడా పొడి' సినిమాతో అరంగేట్రం చేసి హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకుంది. ఆ తరువాత కన్నడ, మలయాళ సినిమాల్లో హీరోయిన్‌గా క్రేజీ స్టార్లతో కలిసినటించింది. కానీ ఆశించిన స్థాయిలో అవకాశాల్ని దక్కించుకోలేక పోయింది. కమర్షియల్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకోలేక పోయింది. విశాల్ నటించిన పందెం కోడి-2 సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా హీరోకు తగ్గ ప్రాధాన్యత ఉన్న నెగెటివ్ పాత్రల్లో నటించడం మొదలుపెట్టింది. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలు, మరో పక్క క్యారెక్టర్ ప్రధాన చిత్రాల్లో నటిస్తూ వచ్చింది. కానీ అక్కడ కూడా సక్సెస్ కాలేకపోయింది. అదే సమయంలో తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేసిన 'క్రాక్'లో జయమ్మగా నటించింది. మాస్ మహారాజా రవితేజ నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి సక్సెస్‌ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ప్రస్తుతం డైరెక్టర్‌గా మారి స్రవంతి మూవీని నిర్మిస్తూ, నటిస్తూ రూపొందిస్తోంది. ప్రియమణి, కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ ట్రైలర్‌ని శనివారం రిలీజ్ చేశారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన వరలక్ష్మీ శరత్ కుమార్ ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంది. 'గోపీ సార్ నా స్నేహితుడు, గురువు, నా మెంటర్.. తను నా లైఫ్‌ని తెలుగు సినిమాతో రీలాంచ్ చేశాడు. ఎప్పటికీ ఆయన్ని అభిమానిస్తూనే ఉంటాను. ఆయన వల్లే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నాను. ఆయన నాకు సెకండ్ లైఫ్ ఇచ్చారు' అంటూ భావోద్వేగానికి లోనైంది.




## బిగ్ బ్లాస్ట్..

### ఒకే ఫ్రేమ్‌లో కమల్‌హాసన్, రజనీకాంత్!

ఇండియన్ సినిమా హిస్టరీలో ఒక బిగ్ సర్ప్రైజ్ వచ్చేసింది. దశాబ్దాలుగా అభిమానులు కంటున్న ఒక అద్భుతమైన కల ఇప్పుడు నిజం కాబోతోంది. సౌత్ ఇండియన్ ఇండస్ట్రీకి చెందిన ఇద్దరు లెజెండరీ సూపర్ స్టార్లు ఒకే సినిమాలో కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం.ఇప్పుడు అదేమేజిక్ జరగబోతోంది. దానికి సంబంధించిన ఒక అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వీడియో సోషల్ మీడియాను షేక్‌చేస్తోంది.దాదాపు 47ఏళ్ల తర్వాత లోకనాయకన్ కమల్‌హాసన్, సూపర్‌స్టార్ రజనీకాంత్ కలిసి నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ మెగా ప్రాజెక్టుకు ప్రస్తుతం #KHxRK అని వర్కింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. రెడ్ జైంట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియో చూస్తుంటేనే పూనకాలు వచ్చేస్తు న్నాయి. ఈ వీడియోలో ఇద్దరు స్టార్లు తమదైన క్లాస్ లుక్‌తో ఎంట్రీ ఇచ్చారు. ఒక గ్యారేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కమల్ హాసన్, రజనీకాంత్ నడుచుకుంటూవస్తుంటే వచ్చే ఎలివేషన్ సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రజనీకాంత్ తనదైన స్టైల్లో సన్ గ్లాసెస్ పెట్టుకోవడం, కమల్‌హాసన్ చాలా సీరియస్‌గా చూస్తూ నడవడం చూస్తుంటేనే ఈ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతోందో అర్థమవుతోంది. ఇద్దరూ బ్లాక్ అండ్ బ్రౌన్ కలర్ సూట్లలో చాలా స్టైలిష్‌గా మెరిసిపోయారు. నెల్సన్ కూడా ఒక వెరైటీ ఎలిమెంట్‌తో సర్ప్రైజ్ ఇచ్చారు. ఒక కారులో వెళ్తున్న కమల్, రజనీలు అనిరుద్ నెల్సన్‌ని చూస్తూ "ఎవరు హీరో?" అని అడగడం ఆకట్టుకుంది. దీనికి రజనీకాంత్ తనదైన మార్క్ నవ్వుతో రియాక్ట్ అవ్వడం అభిమానులకు ఫుల్ కిక్ ఇచ్చింది.

## నాగ్... తగ్గట్లేదుగా!

టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ గురించి రీసెంట్‌గా మరో ఇంట్రెస్టింగ్ డిస్కషన్ మొదలైంది. 'మహానటి'లాంటి క్లాసిక్ హిట్‌తో తన ప్రతిభను చాటుకున్న నాగి ఆ తర్వాత చిరంజీవితో 'జగదేకవీరుడు-అతిలోకసుందరి' సినిమాకు సీక్వెల్ చేయాలని అనుకున్నారని గుసగుసలు వినిపించాయి. కానీ తర్వాత దాని గురించి ఎలాంటి వార్తా వినిపించలేదు. సోషియో ఫాంటసీ మూవీగా వస్తోన్న విశ్వంభర ఈ బ్యాక్ డ్రాప్‌లోనే ఆ సినిమాకు సీక్వెల్‌గా ఓ కొత్త తరహా కథను రెడీ చేసుకుని మెగాస్టార్‌తో సినిమా చేద్దామనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సమయంలో అది ముందుకు వెళ్లలేదు. ఇదిలా



ఉండగా... ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో చేస్తున్న తాజా సినిమా విశ్వంభర కూడా ఫాంటసీ జానర్‌కే చెందినదనే విషయం తెలిసిందే. ఈ సినిమాలో భూమిపైకి దేవకన్య కాకుండా, హీరోని మరో గ్రహానికి, విశ్వంభర లోకానికి తీసుకెళ్తూ విశ్వంభర కథను రాసుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మూవీలో జగదేకవీరుడు అతిలోకసుందరి సినిమాకు సంబంధించిన ఓ ట్విస్ట్ కూడా ఉంటుందంటున్నారు.

## ఒక రోజు ముందుగానే...

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు శ్రీవిష్ణు. ఆయన నటించిన 'విష్ణు విన్యాసం','మృత్యుంజయ్' చిత్రాలు బ్యాక్ టూ బ్యాక్ విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. వీటిలో ఒక సినిమా వాయిదా పడడంతో ఆ స్థానంలోకి మరొకటి వచ్చేసింది.

శ్రీ విష్ణు హీరోగా శ్రీహుసేన్ షా కిరణ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మృత్యుంజయ్' ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6కు వాయిదా పడిన విషయం తెలిసిందే. దీంతో ఫిబ్రవరి 28న విడుదల కావాల్సిన 'విష్ణు విన్యాసం' ఒకరోజు




ముందే సందడి చేయనుంది. ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలుపుతూ టీమ్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన ఈ కామెడీ డ్రామాలో  నయన్ సారిక నటించారు.



## అల్లు అర్జున్ గ్రాండ్ పార్టీ
## రామ్‌చరణ్ దంపతుల హాజరు

అల్లు వారింట పెళ్లి సందడి మొదలైంది. అల్లు శిరీష్-నయనిక వివాహం మార్చి 6న జరగనుంది. ఇప్పటికే పెళ్లి పనులు షురూ కాగా.. తాజాగా అల్లు అర్జున్ తన నివాసంలో గ్రాండ్ పార్టీ ఇచ్చారు. రామ్‌చరణ్ దంపతులతో పాటు టాలీవుడ్‌లోని పలువురు సెలబ్రిటీలు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ పార్టీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవలే దుబాయ్‌లో బ్యాచిలర్ పార్టీ కూడా జరిగింది. అందులో ఫ్రెండ్స్ సందడి చేయగా తాజాగా కుటుంబసభ్యులు, టాలీవుడ్లోని స్నేహితుల కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అల్లు శిరీష్‌కు అతడి ప్రియురాలు నయనికతో గతేడాది అక్టోబర్లో నిశ్చితార్థం జరిగింది. వీరి వివాహం కోసం పెళ్లి పిలుపులు ప్రారంభించారు. ఇటీవలే తొలి శుభలేఖను శిరీష్.. తన మావయ్య, అగ్ర కథానాయకుడు చిరంజీవికి అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.




అమరావతి క్వాంటమ్ వ్యాలీలో
ఏఐ క్వాంటం
ఎక్స్ లెన్స్ సెంటర్
2026 చివరి నాటికి ఏర్పాటు
ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వేదికగా UNICC తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా ఈ సెంటర్ ను తీర్చిదిద్దుతారు
AI
AI